మంగళవారం నిరసన తెలుపుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న రెక్టార్ కింగ్

- వార్త 8లో



ఏయూలో ఎందుకిలా!?

విద్యార్థుల వరుస ఆందోళనలు

- వీసీ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనలు
- గత ప్రభుత్వ హయాంలో సమస్యలున్నా మౌనం
- కార్యాలయం ఎదుట ఇనుప గ్రిల్స్ ఏర్పాటుచేసినా ప్రశ్నించేందుకు సాహసించని వైనం
- ఇప్పుడు ఏకంగా ఛాంబర్‌లోకే...
- శతాబ్ది ఉత్సవాల వేళ వర్సిటీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై సీనియర్ ప్రొఫెసర్ల ఆందోళన

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి):

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు గతంలో ఎన్నడూ లేని విధంగా ఏదో ఒక సమస్యపై తరచూ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వీసీ కార్యాలయం వద్దకు చేరుకుని బైఠాయిస్తున్నారు. గతంలో ఉన్నతాధికారులను ప్రశ్నించడానికి, అసలు సమస్యను చెప్పుకోవడానికి కూడా ముందుకురాని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు... ఇప్పుడు పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వర్సిటీలో పాలకులు మారారు. తొలుత ప్రొఫెసర్ జి.శశిభూషణ్ ఇన్‌చార్జి వీసీగా నియమితులు కాగా, ఆ తరువాత పూర్తిస్థాయి వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో శశిభూషణ్, ఇప్పుడు రాజశేఖర్ హయాంలో అనేకమార్లు విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. అదే ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. వైసీపీ హయాంలో విద్యార్థి సంఘాలు గానీ, విద్యార్థులుగానీ తమ సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుండేది కాదు. ఇప్పుడు అందుకు అవకాశం ఉన్నప్పటికీ అనేక సందర్భాల్లో విద్యార్థులు ఆందోళనబాట పట్టడం వెనుక కారణాలేమిటో అంతుబట్టడం లేదు. ముఖ్యంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ విద్యార్థులు తరచూ ఆందోళనలకు దిగడం వర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చుతుందని సీనియర్ ప్రొఫెసర్లు పేర్కొంటున్నారు. విద్యార్థుల ఆందోళనలను వెనకుండి ఎవరో నడిపిస్తున్నారనే అనుమానాలను వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయమై వర్సిటీలోనూ చర్చ జరుగుతోంది.



విద్యార్థి మరణం నేపథ్యంలో ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలపై వీసీని ప్రశ్నిస్తున్న విద్యార్థులు (ఫైల్ ఫొటో)

గతంలో ఏయూ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్



అరడజనుసార్లు ఆందోళనలు

పాలకులు మారిన తరువాత వివిధ కారణాలతో అరడజనుసార్లకుపైగా విద్యార్థులు ఆందోళనలు చేశారు. తొలిసారి గత ఏడాది ఆగస్టులో భోజనం సరిగా లేదంటూ వివిధ వసతి గృహాలకు చెందిన విద్యార్థులు వీసీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. దీనిని అప్పటి ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణ్ సీరియస్‌గా తీసుకుని పరిష్కరించే ప్రయత్నం చేశారు. విద్యార్థుల ఆధ్వర్యంలో మెస్ కమిటీలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అలాగే, ఎప్పటికప్పుడు మెస్‌లను తనిఖీ చేసేలా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. అయితే, మెస్ కమిటీల నిర్వహణ బాధ్యతలు తీసుకునేందుకు చాలామంది విద్యార్థులు ముందుకురాలేదు. కొద్దినెలలు గడిచిన తరువాత మరోసారి అదే విధమైన ఆరోపణలతో విద్యార్థులు ఆందోళన చేశారు. ఆ తరువాత పూర్తిస్థాయి వీసీగా ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఆయన వచ్చిన తరువాత విద్యార్థుల ఆందోళనలు మరింత పెరిగాయి. భోజనం సరిగా లేదని ఒకసారి, భోజనంలో పురుగులు, జెర్రిలు ఉంటున్నాయని మరోసారి విద్యార్థులు నిరసన తెలియజేశారు. క్యాంపస్‌లోని ఆరోగ్య కేంద్రంలో సమస్యలను పరిష్కరించాలంటూ ఒకసారి ఆందోళన చేపట్టారు. ఆ తరువాత వసతి గృహాల్లో అదనపు బిల్లులు వసూలు చేస్తున్నారంటూ మహిళా ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థినులు ఆందోళన చేశారు. కొద్దిరోజుల కిందట హాస్టల్ విద్యార్థి ఒకరు గుండెపోటుతో చనిపోయారు. ఈ నేపథ్యంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి చనిపోయాడంటూ పదుల సంఖ్యలో విద్యార్థులు వీసీ కార్యాలయంలోకి వెళ్లి గొడవ చేశారు. వర్సిటీలో ఐఐఎంకు కేటాయించిన భవనాన్ని ఆర్ట్స్ అండ్ కామర్స్

... మిగతా 6వ పేజీలో

భూకంపం

నగరంలో తెల్లవారుజామున 4.19 గంటల సమయంలో కంపించిన భూమి



భూకంప తీవ్రతకు సంబంధించి నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ విడుదల చేసిన చిత్రం

- రిక్టర్ స్కేల్‌పై 4.0గా నమోదు
- అనేక చోట్ల పెద్ద శబ్దాలు
- విశాఖ సేఫ్ జోన్‌లో ఉందన్న భూ భౌతిక శాస్త్రవేత్తలు
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున 4.19 గంటల సమయంలో ఒక నిమిషంపాటు భూమి కంపించింది. సుమారు పది కిలోమీటర్ల లోతులో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.0గా నమోదైనట్టు నేషనల్ సెంటర్ సెస్మాలజీ వెల్లడించింది.

కేంద్ర స్థానం తొట్లకొండ ప్రాంతంగా భూ భౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రధానంగా నగర పరిధిలోని అక్కయ్యపాలెం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎంవీపీ కాలనీ, ఆరిలోవ, భీమిలి, మధురవాడ తదితర ప్రాంతాల్లో భూకంప తీవ్రత కనిపించింది. ఆ సమయంలో పెద్ద శబ్దం వినిపించింది. అప్పటికే నిద్రలేచినవారు ఈ శబ్దాలకు ఆందోళన చెందగా, నిద్రలో ఉన్న వారికి మాత్రం భూమి కంపించిన విషయం తెలియలేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల, చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా భూమి కంపించడంతోపాటు శబ్దాలు వచ్చినట్టు శాస్త్రవేత్తలు వెల్లడించారు.

విశాఖ సేఫ్ జోన్

విశాఖ జిల్లాలో అనేకమార్లు భూకంపం వచ్చింది. అయితే, తీవ్రత ఎప్పుడూ స్వల్పంగానే ఉంటుందని, దానికి కారణం విశాఖ భూకంప తీవ్రత తక్కువగా ఉండే జోన్‌లో ఉండడమే కారణమని నిపుణులు చెబుతున్నారు. దేశంలోని భూకంపాలు సంభవించే ప్రాంతాలకు సంబంధించిన వివరాలతో ఇండియన్ సెస్మలాజికల్ అబ్జర్వేటర్ ఒక మ్యాప్‌ను రూపొందించింది. ఏ ఏరియాల్లో భూకంపం ఎక్కువగా వస్తుందన్న దాన్ని ఇందులో పేర్కొంది. దీని ప్రకారం విశాఖ రీజియన్‌లో భూకంపాలు వస్తాయి. కానీ, తీవ్రత సాధారణ స్థాయిలో ఉంటుంది. విశాఖ భూకంపాలకు సంబంధించి సేఫ్ జోన్‌లోనే ఉందని నిపుణులు పేర్కొంటు న్నారు. భూకంప తీవ్రత 4.5 (రిక్టర్ స్కేల్‌పై) వరకూ ఇబ్బంది ఉండదని, అంతకు మించితే కొంత ప్రమాదం ఉంటుందని

... మిగతా 6వ పేజీలో

పెద్ద శబ్దం రావడంతో ఆందోళన చెందాం

మేము నేరేళ్లవలస కాలనీలో ఉంటున్నాం. తెల్లవారుజామున నాలుగు గంటలకు బాబు (3) నిద్రలేచాడు. మళ్లీ నిద్రపుచ్చుతున్నాం. సుమారు 4.19 గంటలకు ఇంట్లో కుడి భాగం నుంచి ఎడమ భాగానికి ఒక్కసారిగా డ్రిల్లింగ్ మిషన్ వర్క్ చేస్తున్నట్టు పెద్ద శబ్దం రావడంతో ఆందోళన చెందాము. ఏదో జరుగుతుందని బయటకు వచ్చాం. మాలాగే వీధిలో నాలుగైదు ఇళ్లలో నుంచి ప్రజలు బయటకు వచ్చారు. దీంతో భయపడి కారులో అలా, సముద్ర తీరానికి వెళ్లి కొద్దిసేపు గడిపి తిరిగి ఇంటికి చేరాం.

-ఉరిటి రవికాంత్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



డబుల్ డెక్కర్ ఓపెన్ టాప్ బస్సు

పర్యాటకానికి ఓపెన్ టాప్ బస్సు

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి):

పర్యాటకుల కోసం మరో కొత్త బస్సు మంగళవారం నగరానికి వచ్చింది. ఇది డబుల్ డెక్కర్ ఓపెన్ టాప్ బస్సు. ఇంతకుముందు రెండు హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులు వచ్చిన సంగతి తెలిసిందే. అవి డబుల్ డెక్కర్ అద్దాల బస్సులు. ఇది కింద ఏసీతో అద్దాలతోను, పైన ఓపెన్ టాప్‌గా ఉంటుంది. బీచ్ రోడ్డులో ఇందులో ప్రయాణం కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ బస్సును విశాఖపట్నం పోర్టు అధికారులు సమకూర్చారని ఏపీటీడీసీ డివిజన్ మేనేజర్ జగదీశ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్ణయం ప్రకారం పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు.



డబుల్ డెక్కర్ ఓపెన్ టాప్ బస్సు పైభాగం

గోవధ!

నగరంలోని దుకాణాలతో పాటు ఇతర జిల్లాలకు మాంసం రవాణా



వ్యాన్‌లో గోవులు

- నగరంలో పుట్టగొడుగుల్లా వెలిసిన అనధికార కబేళాలు
- పరిసరాల్లో తీవ్రదుర్వాసన
- ప్రజలను చుట్టుముడుతున్న ఆరోగ్యసమస్యలు
- జంతు క్రూరత్వ నిరోధక చట్టానికి తూట్లు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో అనధికార కబేళాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మారికవలస కబేళాలో కూడా ఎద్దులు, దున్నపోతులను వధించేందుకు మాత్రమే అనుమతి ఉంది. కానీ కొందరు ఆరిలోవ, రైల్వేన్యూకాలనీ, వన్‌టౌన్, తదితర ప్రాంతాల్లో జనావాసాల మధ్య ఇళ్లలోనే గోవులను వధించి మాంసాన్ని దుకాణాలు, ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు అందినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మారికవలస వద్ద కబేళా ఏర్పాటుకు జీవీఎంసీ అనుమతి ఇచ్చింది. జంతు క్రూరత్వ నిరోధక చట్టం-1977 ప్రకారం అక్కడ ఎద్దులు, దున్నపోతులు, మేకలు, గొర్రెలు వంటి వాటిని అన్నిరకాల ఆరోగ్య పరీక్షలు చేసిన తర్వాత ప్రభుత్వ పశువైద్యాధికారి, ప్రజారోగ్య విభాగం అధికారుల సమక్షంలో వధించాల్సి ఉంటుంది. ఒక జంతువును వధించినప్పుడు ఇతర జంతువులకు కనిపించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వధించిన తర్వాత వాటిని పరిశుభ్రత, ఆహార భద్రతకు విఘాతం కలగకుండా ప్రత్యేక వాహనాల్లో దుకాణాలకు రవాణా చేయాల్సి ఉంటుంది. నగరంలో ఇంకెక్కడా జంతువులను వధించేందుకు అనుమతి లేదు. కానీ కొంతమంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా జంతు క్రూరత్వ నిరోధక చట్టానికి తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జనావాసాల మధ్య ఇళ్లలోనే కబేళాలు ఏర్పాటుచేసుకుంటున్నారు. పశుమాంసం విక్రయానికి జీవీఎంసీ నుంచి ట్రేడ్ లైసెన్స్ తీసుకుని వాటి ముసుగులో ఆవులను వధిస్తున్నారు.

విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల నుంచి ఆవులను కొనుగోలు చేసి, రాత్రిపూట వ్యాన్‌లు, కంటెయినర్లలో నగరానికి తీసుకువస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా తమ స్థలాల్లో దింపుతున్నారు. రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజాము వరకు అనధికార కబేళాలో ఆవులను వధించి మాంసాన్ని నగరంలోని దుకాణాలతోపాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల వ్యాన్‌లో నగరం నుంచి సుమారు 600 కిలోల ఆవు మాంసాన్ని తరలిస్తుండగా ఆనందపురం వద్ద పోలీసులు పట్టుకుని కేసు నమోదుచేశారు.

ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోని అధికారులు

అనధికార కబేళాల నిర్వాహకులు పశువులను వధించినప్పుడు వచ్చే రక్తాన్ని నేరుగా డ్రైనేజీల్లోకి వదిలేస్తున్నారు. దీనివల్ల దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అలాగే ఎముకలు, ఇతర వ్యర్థాలను సమీపంలోని డంపర్‌బిన్లలో పడేస్తున్నారు. పశుమాంసం విక్రయం పేరుతో అనుమతి తీసుకుని యథేచ్ఛగా ఆవులను వధిస్తున్నా అధికారుల కళ్లకు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. స్థానికులు తమకు కబేళా వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నా కనీసం చర్యలకు ఉపక్రమించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆవులను హింసించడం, వధించడం తీవ్రమైన నేరం. అలా ఎవరైనా

... మిగతా 6వ పేజీలో

కనకమహాలక్ష్మి ఆలయంలో 21 నుంచి మార్గశిర మాసోత్సవాలు



కనకమహాలక్ష్మి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

- భక్తుల రద్దీకి తగినట్టుగా ఏర్పాట్లు
- నిర్ణీత సమయాల్లోనే వీవీఐపీలకు దర్శనాలు
- దేవస్థానం అధికారులతో కలెక్టర్ సమీక్ష

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి ఆలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభ కానున్న మార్గశిర మాసోత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సూచించారు. ఉత్సవాల నేపథ్యంలో

... మిగతా 6వ పేజీలో

విశాఖ డీఎఫ్‌వోగా రవీంద్ర

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం డివిజనల్ అటవీ అధికారిగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డీఎఫ్‌వో రవీంద్ర దామ (2017 ఐఎఫ్‌ఎస్‌బ్యాచ్) నియమితులయ్యారు. ఇక్కడ డీఎఫ్‌వోగా ఉన్న అనంతశంకర్‌ను గత ఏడాది ప్రభుత్వం బదిలీ చేసింది. అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ఇటీవల జూ క్యురేటర్ మంగమ్మకు అదనంగా డీఎఫ్‌వో బాధ్యతలు అప్పగించారు.

కొండారెడ్డి కాల్‌డేటా సేకరణ

ఆ సమాచారాన్ని విశ్లేషించిన తరువాత కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్న పోలీసులు

డ్రగ్స్ కేసులో దర్యాప్తు ముమ్మరం

- పద్మనాభం రిసార్ట్స్‌లో పార్టీపై ఆరా
- వైసీపీ నేతల్లో గుబులు
- ఏ క్షణంలో తమను పోలీసులు పిలుస్తారోనని ఆందోళన

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

డ్రగ్స్ వ్యవహారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గుబులు రేపుతోంది. ఇప్పటికే ఈ కేసులో ఆ పార్టీ విద్యార్థి విభాగం నేత పులగం కొండారెడ్డిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కొండారెడ్డి చాలాకాలంగా డ్రగ్స్‌ను దిగుమతి చేసుకుంటూ, పలువురికి సరఫరా చేసినట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కొండారెడ్డి ఎన్నిసార్లు డ్రగ్స్ తెచ్చాడు, ఎవరెవరికి అందజేశాడు, అతనితో తరచూ కాంటాక్టులో ఉన్న వారెవరనే దానిపై పోలీసులు దృష్టిసారించారు. కొండారెడ్డి కాల్‌డేటా తెప్పించుకుంటామని, కస్టడీకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారిస్తామని డీసీపీ ప్రకటించడంతో ఏ క్షణంలో పోలీసుల నుంచి పిలుపు వస్తుందోనని ఆ పార్టీలో కొందరు ఆందోళన చెందుతున్నట్టు తెలిసింది.



పులగం కొండారెడ్డి

కొండారెడ్డి ఎంబీఏ చదువుతున్నప్పటికీ వైసీపీలో కొందరు ముఖ్య నేతలకు సన్నిహితంగా ఉంటూ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పదవి దక్కించుకున్నాడు. జిల్లాకు చెందిన నేత ఒకరు ...కొండారెడ్డితో రూ.మూడు లక్షలు షాపింగ్ చేయించుకుని, ఆ తర్వాత అతడి పేరును పదవికి ప్రతిపాదించారని చెబుతున్నారు. అప్పటి నుంచి సదరు నేతతో కొండారెడ్డి సన్నిహితంగా ఉంటుండడంతో డ్రగ్స్ అంశంలో ఆయన పాత్రపైనా ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు కొండారెడ్డి నగరానికి చెందిన ఉత్తరాంధ్ర యువజన విభాగం పదవిలో ఉన్న నేతతోనూ సన్నిహిత సంబంధాలు కలిగివున్నట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. ఆ నేత ఈ ఏడాది జూన్‌లో పద్మనాభం వద్ద ఒక రిసార్టులో నైట్ పార్టీ ఏర్పాటుచేశారని, అక్కడ అర్ధరాత్రి దాటిన తరువాత డ్రగ్స్ వాడినట్టు చెబుతున్నారు. కొండారెడ్డి పుట్టినరోజు

... మిగతా 6వ పేజీలో

లీజుకు నో

- ప్రేమ సమాజం భూములపై కార్యవర్గం అత్యవసర భేటీ
- సొంతంగానే అభివృద్ధి చేయాలని నిర్ణయం
- రుషికొండ వద్ద పెట్రోల్ బంకు ఏర్పాటుపై చర్చ



ప్రేమసమాజం భూములు

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి):

డాబాగార్డెన్స్‌లోని ప్రేమ సమాజంలో కార్యవర్గ సభ్యులు అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. భూముల అంశంపై లోతుగా చర్చించారు. రుషికొండలో సంస్థకు చెందిన విలువైన భూములను పలువురు లీజుకు అడుగుతున్న నేపథ్యంలో 'ప్రేమ సమాజం భూములపై పెద్దల కన్ను' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ఒక కథనం ప్రచురించింది. దీనిపై పెద్దఎత్తున చర్చ జరిగింది. దీంతో సంస్థ బాధ్యులు కార్యవర్గంతో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు.

భూముల లీజుకు సంబంధించి తెర వెనుక ఎవరికైనా హామీలు ఇచ్చారా?...అనే దానిపై చర్చ జరిగింది. ఎవరూ ఎవరికీ ఏమీ హామీ ఇవ్వలేదని, కార్యవర్గం అంతా ఒక మాటపైనే నిలవాలని నిర్ణయించారు. అంతేకాకుండా భూములు లీజుకు

... మిగతా 6వ పేజీలో

రీ సర్వేలో తప్పులతో రైతులకు తిప్పలు

పద్మనాభం రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గతంలో నిర్వహించిన భూముల రీ సర్వేలో రెవెన్యూ అధికారులు చేసిన తప్పుల వల్ల రైతులకు తిప్పలు తప్పడం లేదు. భూముల సర్వే కోసం రైతుల వద్ద నుంచి అధికారులు పాసు పుస్తకాలు, ఆదార్ కార్డులు, ఇతర సమాచారం సేకరించారు. సర్వే వివరాల నమోదులో చేసిన తప్పిదాల వల్ల కొంతమందికి భూమి లేకపోయి నప్పటికీ ఉన్నట్టు, మరికొందరి రైతుల సాగు విస్తీర్ణం తక్కువగా, ఇంకొందరికి ఎక్కువగా నమోదు అయింది. వీటిని సరిచేసుకోవ డానికి రైతులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తు న్నారు. మండలంలోని 22 పంచాయతీల్లో కృష్ణాపురం, బి.తాళ్లవల స, పద్మనాభం గ్రామాలు ఇనాం భూములు కావడంతో మిగిలిన పంచాయతీల్లో రీ సర్వే చేపట్టారు. ప్రస్తుతం రెడ్డిపల్లి, పొట్నూరు. పాండ్రంగిలో రీసర్వే కొనసాగుతోంది. కాగా ఎవరికైనా సర్వే అనం తరం భూముల్లో తప్పులు దొర్లినట్టయితే వాటి వివరాలు, అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే సమస్యను పరిశీలిం చి, పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు.

మొబైల్ ఫోన్ చోరీ నిందితులు పట్టివేత

తగరపువలస, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస రామా లయం వద్ద గత నెల 9న ఉదయం 5 గంటలకు డివీస్ కంపెనీకి వెళ్లడానికి నిల్చుని ఉండగా మొదరమొట్ల ప్రసాదరావు అనే దివీ స్ ఉద్యోగి వద్ద ఫోన్‌ను గుంజుకుని పోయిన ముగ్గురు నిందితు లను మంగళవారం అరెస్టు చేసినట్టు క్రైం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సూర్యప్రకాశరావు తెలిపారు. బాధితుడు ప్రసాదరావు ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి ఈ నేరానికి పాల్పడిన ఉప్పాడ మహేష్‌కుమార్, (సంతపేట) కొయ్య భరత్ (సత్యనారాయణపే ట) రిక్క శశికుమార్ (చిల్లపేట)లను అరెస్టు చేసినట్టు తెలిపారు. నింధితులు ఫోన్ లాక్కొని వెళ్లే సమయంలో ఉపయోగించిన స్కూ టీని కూడా స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. భాదితుడికి ఫోన్ అప్పగించామని, కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ సూర్య ప్రకాశరావు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి



ఆలయ కరపత్రం విడుదల చేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

భీమునిపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) :సాగరతీరంలో శిథి లస్థితికి చేరిన అయ్యప్పస్వామి ఆలయం పునర్నిర్మాణానికి భక్తు లు సహకారం అందించాలని అయ్యప్పస్వామి ట్రస్టు అధ్యక్షుడు నుసరావు కామేశ్వర మాధవశాస్త్రి తెలిపారు. ఈమేరకు ఆలయం లో మంగళవారం ఆలయ పునర్నిర్మాణ కరపత్రాన్ని వారు విడుద ల చేశారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ముసునూరి సూర్యశ్రీనివాసరావు, కోశాధికారి మొకర నర్సింగరావు, ఉపాధ్యాక్షు లు కదిరి జగన్నాథం, సమన్వయకర్త గుగ్గిళ్ల సాయిపాల్గొన్నారు.

భీమిలిలో స్వల్ప భూ ప్రకంపనలు

- వేకువ జాము 4.17 గంటల నుంచి 4.19 గంటల మధ్య కంపించిన భూమి
- ఆందోళనకు గురైన ప్రజలు
- వేకువ జాము కావడంతో నిద్రలో తెలియదంటూ పలువురి విస్మయం

భీమునిపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : భీమిలి తీరప్రాంతంలో మంగళవారం తెల్ల వారుజామున స్వల్పంగా భూమి కంపించింది. సుమారు 4.17 గంటల నుంచి 4.19 గంటల మధ్య పెద్ద శబ్దంతో భూ ప్రకంపనలు సంభ వించడంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు ఆందో ళనకు గురయ్యారు. భీమిలి నేరేళ్లవలస కాల నీ, చిన్నబజార్, మంగమారిపేటలలోఈ ప్రకం పనలు సంభవించినట్టు అయా గ్రామాల ప్రజలు తెలిపారు. కొందరు డ్రిల్లింగ్ మిషన్ వర్క్ చేసేటపుడు వచ్చే శబ్దంలా ఉందని, మరికొందరు అతివేగంగా దడదడ అంటూ శ బ్దం వినిపించిందని, ఇంకొందరు ఫ్లై ఓవర్ బ్రి డ్జి కింద ఉన్నపుడు పై నుంచి భారీ వాహనం వెళుతున్నపుడు వచ్చే శబ్దంలా ఉందని, హైవే పై వేగ నియంత్రణకు ఉండే రంబుల్ స్ట్రిప్స్ పై నుంచి ఖాళీగా ఉండే భారీ వాహనం వెళ తున్నపుడు వచ్చే భారీ శబ్దం అనిపించిందని చెప్పారు. భూకంపం వచ్చిన తరువాత నేరేళ్ల వలస కాలనీ, మంగమారిపేట, వీబీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో పలువురు ఆందోళనతో ఇంటి నుంచి బయటకు వచ్చారు.

కాగా, వేకువ జాము కావడంతో తమకేమీ తెలియలేదని చాలామంది పేర్కొన్నారు. అసలు భూకంపం వచ్చినట్టు వార్త ప్రసారాల సాధన ద్వారా మాత్రమే తెలిసిందని చెప్పారు.

నేడు శ్రీరాధాకృష్ణ మహోత్సవాలు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

భీమునిపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్తీక శుద్ధ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈనెల 5న శ్రీరాధాకృష్ణ మహోత్సవాలను ఘనంగా నిర్వ హించనున్నట్టు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం నాయకులు తెలి పారు. మంగళవారం సాగరతీరంలో ఉన్న శ్రీరాధాకృష్ణ ఆలయం వద్ద ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యావ సంఘం నేతలు మాట్లాడుతూ బుధవారం ఉదయం 8.18 గంటల నుంచి శ్రీరాధాకృష్ణ కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మ ధ్యాహ్నం ఆలయం వద్ద మహానారాయణసేవ నిర్వహించనున్నట్టు తెలిపా రు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం నాయకులు అక్కరమాని అవి నాష్, ఎలమంచిలి మురళి, గుడ్డాల ఎల్లయ్య, పిస్నింటి వెంకటరమణ, కోరా డ రమణ, కోండ్రు రామ సూరప్పడు, బొట్ట రామకృష్ణ, నమ్మి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు బీమా పరిహారం పత్రాలు అందజేత



బీమా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వివిధ ప్రమా దాల్లో మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆయా బీమా సంస్థలు పరిహారం కింద మంజూరు చేసిన పరిహారానికి సంబంధించిన పత్రాలను పార్టీ తరఫున ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు అందజేశారు. మంగళవారంఎంవీపీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు రూ.15 లక్షల పత్రాలను అందించారు. ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామానికి చెం దిన కోరాడ సత్యవతి, అదే మండలం వేములవలసకు చెందిన గె డ్డం సావిత్రి, పద్మనాభం మండలం బాందేవపురానికి చెందిన పొ ట్నూరు పైడిరాజు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొ ప్పున బీమా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా పార్టీ ఎల్లపుడూ ని లుస్తుందన్నారు.ప్రపంచంలోనే కార్యకర్తల కోసం సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైనా రాజకీయ పార్టీ టీడీపీ మాత్రమేనన్నారు. కా ర్యక్రమంలో చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, బీఆర్బీ నాయుడు, గంట్రెడ్డి రమేష్, సాగి కృష్ణమూర్తి రాజు, బంగారునా యుడు, కాళ్ల సత్యనారాయణ, అంగటి రాము, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కురుమాదేవి



పద్మనాభం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈపాఠశాలలో పదో తరగతి చదు వుతున్న కె.కుసు మాదేవి విశాఖప ట్నంలోని పోలీసు గ్రౌండ్స్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అథ్లెటిక్స్‌లో డిస్కస్ త్రోలో ప్రథ మస్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కైంది. ఈ సందర్భంగా కుసుమాదేవిని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, ఎస్ఎస్ఏ ఏపీసీ డిచంద్రశేఖర్, జీసీడీవో శ్రీదేవి, ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తదితరులు అభినందించారు.

కొండారెడ్డి కాల్‌డేటా సేకరణ

... 5వ పేజీ తరువాయి

కూడా వచ్చే నెలలో ఉందని, యువజననేత ఏర్పాటుచేసిన స్థాయిలోనే పార్టీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని, అందుకోసమే భారీగా డ్రగ్స్‌ను తెప్పించినట్టున్నాడని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కొండారెడ్డితోపాటు పద్మ నాభం వద్ద రిసార్టులో పార్టీ ఇచ్చినట్టు అనుమానిస్తున్న నేత కాల్‌డేటా ఆధా రంగా వారితో సంబంధాలు కలిగి వున్న నేతలు, అనుమానితులను గుర్తించేప నిలో పోలీసులు ఉన్నారు. కాల్‌డేటా వచ్చిన తర్వాత వాటిని విశ్లేషించి అనుమా నితుల జాబితాను తయారుచేసిన తర్వాత కొండారెడ్డి, గీత్‌చరణ్, హర్షవర్ధన్‌నా యుడును కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్నారు. కాల్‌డేటాలోని వివరాలు, కస్ట డీలో వారిచ్చే సమాధానాలు, వివరణ ఆధారంగా డ్రగ్స్ వినియోగం, విక్ర యంతో సంబంధాలు కలిగివున్నట్టు భావించే వారిని విచారించాలని నిర్ణయిం చారు. దీంతో కొండారెడ్డి, ఉత్తరాంధ్ర యువజన విభాగంలో ముఖ్య పదవిలో ఉ న్న నేతతో సంబంధాలు కలిగివున్న నేతల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్యను ఎలా ఎదుర్కొనవచ్చుననే దానిపై న్యాయవాదులతో చర్చిస్తున్నట్టు తెలిసింది.

భూకంపం

... 5వ పేజీ తరువాయి

ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాథరావు వెల్లడించారు. 4.5 దాటితే భవనాలు ఊగడం, పగుళ్లు రావడం వంటివి జరుగుతాయన్నారు.

శబ్దాలకు కారణం అదే.?

సాధారణంగా భూకంపం సంభవించినప్పుడు పెద్దగా శబ్దాలు రావు. కానీ, కొన్ని సందర్భాల్లో భూకంప తరంగాలు ధ్వని తరంగాలు రూపంలోకి మారి శబ్దాలకు కారణమవుతాయి. మంగళవారం ఉదయం విశాఖ రీజియన్‌లో సంభవించిన భూకంపంతోపాటు శబ్దాలు రావ డానికి ఇదే కారణమై ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాఖ రీజియన్ భూకంపా లకు సంబంధించి డేంజర్ జోన్‌లో లేదని, కాబట్టి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాథరావు వెల్లడించారు.

లీజుకు నో

... 5వ పేజీ తరువాయి

ఇవ్వకుండా సొంతంగా అభివృద్ధి చేయాలని కూడా నిశ్చయించారు. ఏ వి ధంగా దీనిపై ముందుకువెళ్లాలనే అంశంపై తదుపరి చర్చించాలని తీర్మానం చేశారు.

పెట్రోల్ బంకులు కూడా సొంతంగానే..

విశాఖపట్నం-భీమిలి మార్గంలో అప్పుఘర్ వద్ద మాత్రమే పెట్రోల్ బంక్ ఉంది. భీమిలి వరకూ ఇంకెక్కడా లేదు. ఈ నేపథ్యంలో రుషికొండలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఆయిల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి. ప్రేమ సమాజం భూములు రహదారిని ఆనుకొని ఎక్కువ విస్తీర్ణంలో ఉండడంతో హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ కంపెనీలు తమకు భూములు లీజుకు కావాలని వేర్వేరుగా లేఖలు రాశాయి. అక్కడ మార్కెట్ రేటు ప్రకారం అద్దె ఇస్తామని, దీర్ఘకాలం లీ జుకు కావాలని కోరాయి. దీనిపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. భూము లు ఎవరికీ లీజుకు ఇవ్వకూడదని నిర్ణయించినందున, ఆయిల్ కంపెనీలకు కూ డా ఆ జాబితాలోకి వస్తాయని కొందరు గుర్తుచేశారు. ప్రేమసమాజం స్వచ్ఛం ద సంస్థ కాబట్టి, 95 ఏళ్లుగా నడుస్తున్నందున, ఆ విభాగంలో సంస్థకు పెట్రోల్ బంక్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేయాలని నిర్ణయించారు. ఆ విధం గా సొంతంగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకుంటే పలువురికి ఉపాధితో పా టు, ఆదాయం కూడా వస్తుందని చర్చ జరిగింది.

దాతల ఆశయం ప్రకారమే భూముల వినియోగం

ప్రేమ సమాజానికి దాతలు పెద్ద మనసుతో భూములు ఇచ్చారని, వాటిని ఆ ప్రకారమే ఉపయోగిస్తామని కార్యవర్గం మంగళవారం ఒక ప్రకటనలో తెలి పింది. లీజు విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేసింది. సం స్థకు రుషికొండలో 47.33 ఎకరాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధి వి.మోహన్‌రా వు తెలిపారు. కార్యవర్గం ఎవరి ప్రలోభాలకు తలొగ్గదని పేర్కొన్నారు.

గోవధ!

... 5వ పేజీ తరువాయి

చేస్తే జంతు క్రూరత్వ నిరోధ క చట్టం-1977 కింద కఠినమైన చర్యలు తీసుకునే అధికారం పోలీస్, ప్రజారోగ్యశాఖ అధికారులకు అప్పగించింది. కానీ ఆయా శాఖల అధికా రులు ఎందుచేతనో అనధికార కబేళాలు, గోవధకు అడ్డుకట్ట వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో దుకాణం నుంచి పోలీసులు, జీవీఎంసీ అధికారులకు భారీగా మామూళ్లు అందడం వల్లేచర్యలకు వెనుకాడుతున్నారనిఆరోపిస్తున్నారు.

గోవులను వధించడం నేరం

డాక్టర్ రవిరాజు, జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి

ఎక్కడైనా గోవులను వధించడం తీవ్రమైన నేరం. నగరంలో మారికవలసలో మాత్రమే కబేళాకు అనుమతి ఉంది. అక్కడ కూడా గోవులను వధించడం నిషే ధం. నగరంలో కొందరు పశుమాంసం విక్రయించడానికి ట్రేడ్ లైసెన్స్ తీసుకుని కబేళా నిర్వహిస్తున్నట్టు తెలిసింది. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. త్వర లోనే కమిషనర్ అనుమతితో పోలీసుల సహాయం తీసుకుని అనధికార కబేళా లపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తాం. నిర్వాహకులు ఎంతటివారైనా కేసులు నమోదు చేస్తాం. పశుమాంసం విక్రయించేవారు విధిగా మారికవలస నుంచి మాత్రమే మాంసం తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇళ్లలో పశువులను వధిస్తే నీరు, పరిసరాలు కలుషితమై అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అలాంటివారికి ముకుతా డు వేస్తాం.

మధురవాడలో భూప్రకంపనలు

మధురవాడ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మధురవాడ పరిసర ప్రాంతాల్లో మంగళ వారం వేకువన 4.16 గంటల నుంచి 4.20 గంటల మధ్య భూమి స్వల్పంగా కంపించిం ది. భూప్రకంపనలు బహుళ అంతస్థుల భవ నాల్లో ఉన్నవారు స్పష్టంగా గుర్తించారు. నిద్రలో ఉన్న కొందరు అకస్మాత్తుగా శబ్దం రావడంతో లేచి ఆందోళన చెందారు. కప్‌బో ర్డులో ఉన్న కొన్ని వస్తువులు కిందపడడంతో భూకంపంగా గుర్తించి అపార్ట్‌మెంట్లులో నివసిస్తున్న వారు ఆందోళనతో కిందకు దిగి పోయారు. కొద్ది సమయం తరువాత భూకం ప తీవ్రత అంతగా లేదని తెలుసుకొని తిరిగి తమ నివాసాలకు చేరుకున్నారు.

మహాలక్ష్మి పద్మాలయంలో నేడు కార్తీక వైభవం

సాగర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సాగర్‌నగర్ బీచ్‌రోడ్డులో ఉన్న మహాలక్ష్మీ పద్మాలయంలో బుధవారం జ్వాలాతోరణం (కార్తీక దీపోత్సవం) పురస్కరించుకుని కార్తీక వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీదేవి హయగ్రీవాచార్యుల ప్రవచన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుం దన్నారు. 720 ఒత్తులతో దీపారాధన, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మధురవాడలో శాఖా గ్రంథాలయం ఏర్పాటుకు వినతి

మధురవాడ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మధురవా డలో శాఖా గ్రంథాలయం ఏర్పాటు చెయ్యా లని స్థానికులు కోరుతున్నారు. గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మధురవాడలో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చినప్ప టికీ ఇంతవరకు నెరవేరలేదు. గ్రంథాలయం లేక పోటీపరీక్షలకు హాజరయ్యే యువత ఇబ్బందిపడుతున్నారు. శాఖా గ్రంథాలయం ఉంటే దిన, వార, పక్ష, మాస పత్రికలతో పాటు జర్నల్స్, రిఫరెన్స్ పుస్తకాలు అందుబా టులో ఉంటాయని యువత ఆశిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసు కొని మధురవాడలో శాఖా గ్రంధాలయం ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

వైభవంగా సింహగిరివాసుని తిరువీధి



మాడవీధిలో స్వామివారి ఊరేగింపు

సింహాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామి తిరు వీధి ఉత్సవం మంగళవారం వైభవంగా జరిపారు. ప్రతి నెలా శుక్లపక్ష చతుర్దశి రో జు నృసింహుని మాస జయంతిని పురస్క రించుకుని సింహగిరి మాడవీధుల్లో ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అదే క్రమంలో మధ్యాహ్నం పవళింపు సేవ తరువాత ఉత్సవమూర్తి గోవిందుని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి పల్లకిలో ఉంచారు. ఆలయ విద్వాంసుల నాద స్వరాలపనలు, పండితుల వేదమంత్రోచ్ఛర ణలు, భక్తుల దైవనామస్మరణల నడుమ సింహగిరి మాడవీధుల్లో తిరువీధి ఉత్సవం చేపట్టారు. మార్గం పొడవునా పలువురు భక్తులు వివిధ ఫలాలు, కర్పూర నీరాజనాలు సమర్పించి స్వామివారిని ఆహ్వానించారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు



గరుడసేవ చేస్తున్న వేదపండితులు

సింహాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం పలు ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. వేకువన సుప్రభాతసేవ, ప్రభాతారాధన జరి పారు. బాలభాగో నివేదన అనంతరం ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరు లతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంక ల్పించి విష్వక్సేనారాధన, పుణ్యాహవచ నాలు చేసి షోడశోపచారాలు సమర్పిం చారు. నారసింహ సహస్రనామావళి పఠిస్తూ పవిత్ర తులసీ దళాలతో అర్చన చేశారు. తరువాత ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని రజిత గరుడ వాహనంపై అధిష్ఠింపజేసి పాల్గొన్న భక్తుల గోత్రనా మాలతో సంకల్పించి నారసింహ అష్టోత్తర శతనామావళితో పూజలు చేశారు. మంగళ వాయిద్యాల వెంట భక్తులు రజిత గరుడ వాహనం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేశారు. పిదప అదే వేదికపై పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో నిత్యకల్యాణోత్సవాన్ని నిర్వ హించారు. భక్తులకు శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు.

మద్దిలో వైభవంగా ధర్మశాస్తా పీఠం తృతీయ వార్షికోత్సవం



అయ్యప్పస్వామికి, పరమేశ్వరుడికి పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పద్మనాభం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్ది ధర్మశాస్తా పీఠం తృతీయ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వ హించారు. అయ్యప్పస్వామి పీఠాన్ని ప్రత్యేకం గా అలంకరించి పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ధర్మశాస్తా పీఠం గురుస్వామి సామవే దం బదరికా వాసు ఆధ్వర్యంలో అయ్యప్ప మా లాధారులతో గణపతిపూజ, నవగ్రహారాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు.

వైసీపీ 2వ వార్డు అధ్యక్షుడిగా భాస్కరరెడ్డి

తగరపువలస, నవంబరు 04 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ వైసీ పీ రెండో వారు అధ్యక్షుడిగా చిల్లపేటకు చెందిన సి.భాస్కరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. భాస్కరరెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మంగరాజు, వెంక టరెడ్డి, హరికిరణ్, ప్రశాంతి,వెంకటేష్ మధునాయుడుపాల్గొన్నారు.

నిద్దరోతున్న డిజిటల్ బోర్డు



వెలగని డిజిటల్ బోర్డు

సింహాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసిం హస్వామి సన్నిధిలో సేవల సమ యాలు, ఆర్జిత సేవల వివరాలు తెలియజేసేందుకు దేవస్థానం అధికారులు సింహగిరిపై పీఆర్ఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డు గత నెల రోజులుగా వెలగడం లేదు. దాంతో భక్తు లకు కావలసిన సమాచారం తెలియడంలేదు. తక్షణమే డిజిటల్ బోర్డుకు మరమ్మతులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

ఇళ్లకు హక్కులు కల్పించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జనసేన నేతలు

సింహాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహావి శాఖ 98వ వార్డు పరిధిలోని సింహాచల వాసుల ఇళ్లకు పూర్తి హక్కులు కల్పించా లని జనసేన వార్డు అధ్యక్షు డు మజ్జి సూరిబాబు కోరారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు జనసేన నేతలు వినతిపత్రం సమర్పించారు. దాని ప్రకారం జీఓ నం 296, జీఓ నం 30కాలనీ వాసుల ఇండ్లకు చట్టపరమైన హక్కులు కల్పించాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కాలనీలో పర్యటించి త్వరలో సమగ్ర విచా రణ చేపట్టనున్నట్టు చెప్పారు.

'పీపీపీ పద్ధతికి ప్రజలు వ్యతిరేకం'



సంతకాలు సేకరిస్తున్న వైసీపీ నేత పోతిన ప్రసాదు తదితరులు

కొమ్మాది, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం తీ సుకున్న వైద్య కళాశాలల పి.పి.పి. పద్ధతి నిర్ణయాన్ని ప్రజలు వ్య తిరేకిస్తున్నారని ఆరోవార్డు వైసీపీ అధ్యక్షుడు పోతిన ప్రసాదు అ న్నారు. మంగళవారం పి.ఎం.పాలెం పరిధి లక్ష్మీవానిపాలెం, సేవా నగర్ ప్రాంతాల్లో పోతిన ప్రసాదు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి సంతకాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పోతిన యల్లాజీ, పిళ్లా రమణబాబు, గాదె రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి మార్గశిర మాసోత్సవాలు

... 5వ పేజీ తరువాయి

ఆలయ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి ఇ బ్బందులు లేకుండా పక్కా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. పో లీస్ బందోబస్తును పెట్టుకొని ట్రాఫిక్ మళ్లింపు, వాహనాలకు పార్కింగ్ సదు పాయం కల్పించాలన్నారు. ప్రతి గురు, శుక్ర, శనివారాల్లో రద్దీ ఎక్కువగా ఉం టుంది కాబట్టి ఆయా రోజులకు ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఉండాలన్నారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు సీసీ టీవీ కెమెరాలు పెట్టుకోవాలన్నారు. నిత్యాన్నదానం, ప్ర సాదాల కౌంటర్లలో తగిన మంది సిబ్బందిని నియమించాలన్నారు. అన్ని విభా గాల అధికారులతో ఆలయం సమీపాన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నా రు. ప్రసాదాల నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని హెచ్చరించా రు. ప్రతి గురువారం ఆ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుల రూట్‌ను మార్చాలని సూచించారు. ఏర్పాట్లపై ముందుగానే అన్ని శాఖల అధికారులు కలిసి జాయిం ట్ ఇన్‌స్పెక్షన్ చేయాలన్నారు.

వైదిక కమిటీ నిర్ణయం మేరకు

భక్తులే నేరుగా అమ్మవారికి అభిషేకాలు చేసి, పసుపు, కుంకుమలు సమ ర్పించే ఆచారంపై సమావేశంలో చర్చ జరిగింది. వారిని అలా అనుమతిస్తే రద్దీ కి తగినట్టుగా దర్శనాలు కల్పించడం ఆలస్యం అవుతుందని ఈఓ శోభారాణి అన్నారు. భక్తులు తీసుకువచ్చిన పసుపు, కుంకుమలను ఉద్యోగులు, వలంటీర్లు తీసుకొని అమ్మవారికి సమర్పించేలా చూస్తామన్నారు. దీనిపై వైదిక కమిటీ సూచనలు తీసుకొని ఆ ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కేటాయించిన సమయాల్లోనే దర్శనాలు: ఈఓ శోభారాణి

మార్గశిర మాసోత్సవాల్లో నాలుగు గురువారాలు (నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీలు) వస్తాయని ఆ రోజుల్లో వీవీఐపీలు దర్శనాల కోసం కేటా యించిన సమయాల్లోనే రావాలని ఈఓ శోభారాణి సూచించారు. ఆయా రోజు ల్లో తెల్లవారుజామున 2.30 గంటలకే దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. సాధారణ రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి దర్శనాలు ఉంటాయన్నారు. భ క్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ జగన్నాథస్వామి ఆలయం వద్ద ఉదయం 11 గం టల నుంచి అన్నదాన వితరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఈఈ సీ హెచ్‌వీ రమణ, ఏఈఓ రాజేంద్ర, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.

ఏయూలో ఎందుకిలా!?

... 5వ పేజీ తరువాయి

విభాగానికి కేటాయించాలని కోరుతూ మంగళవారం పలువురు విద్యార్థులు వీసీ కార్యా లయం వద్ద ఆందోళన చేపట్టారు.

అప్పుడు మౌనమేలా.?

గతంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారు లను కలిసేందుకు కూడా అవకాశం ఉండేది కాదు. వీసీ కార్యాలయం ఎదుట ఇనుప కంచె లు (గ్రిల్స్) ఉండేవి. అప్పుడుఏ విద్యార్థి సంఘం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదు. కూట మి ప్రభుత్వం వచ్చిన తరువాత శశిభూషణ్ ఇన్‌చార్జి వీసీగా ఉన్న సమయంలో ఆ ఇనుప గ్రిల్స్‌ను తొలగించారు. ఇక ఆరోగ్య కేంద్రం అత్యంత దారుణ స్థితికి చేరుకోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణం. అయితే గత ప్రభుత్వ హయాంలో ఎవరూ ప్రశ్నించే సాహసం చేయలేకపోయారు. కానీ, ఇప్పుడు ఏదో ఒక సమస్యపై ఆందోళనలకు దిగుతుండడం క్యాంపస్‌లో చర్చనీయాంశంగా మారింది. క్యాంపస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలనే వాదన వినిపిస్తోంది.

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి



జనవిజ్ఞాన వేదిక సభ్యులతో విద్యార్థులు

కొమ్మాది, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మూఢన మ్మకాలకు, మూఢాచారాల కు విద్యార్థులు దూరంగా ఉంటూ ప్రజలను చైతన్య వంతం చేయాలని జనవి జ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షు డు కృష్ణారావు కోరారు. పి.ఎం.పాలెంలోని సృజ న పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మంగళవారం జిల్లాస్థాయిలో పరీక్ష లు నిర్వహించారు. ఈ పరీక్షలకు జిల్లాలోని 16 పాఠశాలల నుంచి 66 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా విద్యార్థులకు శాస్త్రీయవిజ్ఞానంపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపా రు. ఈ పరీక్షల్లో పాల్గొన్న 5 బృందాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు మురళీధర్, జిల్లా సభ్యులు అప్పలరెడ్డి, నరసిం హమూర్తి, కొండలరావు, లక్ష్మణరావు, షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల హక్కులు కాపాడాలని డిమాండ్



మధురవాడలో వీధి విక్రయదారుల ర్యాలీ


మధురవాడ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వీధివి క్రయదారుల హక్కులు కాపాడాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరి ష్కరించాలని మధురవాడలో ఆ సంఘం నాయ కులు మంగళవారం ర్యాలీ చేపట్టారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లా డుతూ చట్టంలో హక్కులతో కూడిన 18 సౌకర్యాలు ఉన్నాయన్నారు. వీటిని జీవీఎంసీ అధికారులు పట్టిం చుకోకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హైకోర్టు అనుకూలంగా కొన్ని తీర్పులు ఇచ్చినా, వాటిని అధికారులు అమలుచే యడం లేదని ఆక్షేపించారు. తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయవలసివస్తే అందుకు సంఘం సభ్యులు వెనుకాడకూడదని ఆయన తెలిపారు. నాయకులు రాంపిల్లి సన్యాసమ్మ, కణితి కనకమహాలక్ష్మీ, ఆర్గనైజర్ వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు


అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం రెండో మంగళవారాన్ని పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెంలోని శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వర దేవాలయంలో వేంచేసియున్న లింగేశ్వరుడు, నాగదేవత సహిత సుబ్రహ్మణ్య స్వామికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తుల గోత్ర నామాలను చదివి, వారు తీసుకువచ్చిన పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార, పసుపు, కుంకుమలతో భక్తులతో స్వయంగా సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు చేయించారు. తెల్లవారు జాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్టీఎస్ రోడ్డులో వెలగని వీధి దీపాలు


వాహనాల వెలుగు తప్ప అంధకారంలో బీఆర్టీఎస్ రోడ్డు

ఆరిలోవ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో గల బీఆర్టీఎస్ రోడ్డులో వీధిలైట్లు వెలగక పోవడంతో రోడ్డంతా అంధకారం నెలకొంటోంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణిస్తున్నవాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. కేవలం వాహనాల వెలుగులోనే పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారు. కేంద్ర కారాగారం నుంచి పైనాపిల్ కాలనీ వరకు లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా ఉంటోంది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా వీధి లైట్లు వెలి గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సినిమా గైడ్

- **బైసన్** : శారదా,
- **తమ్మా** : రమాదేవి
- **డూడ్** : శరత్, శ్రీరామా, లీలామహల్, శ్రీకన్య, ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **క్రాంప్** : సంగం, కామేశ్వరి, వెంకటేశ్వర-1, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం),
- **ఓజీ** కిన్నెర, కామేశ్వరి, శ్రీకన్య హెవెన్-3, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య,
- **మిరాయి**: సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 30, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 52, బెండకాయలు 54, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 48, ఆనపకాయ 30, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 36, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 92, అల్లం (పాతది) 70, బరబాటి 48, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 54, దోస కాయలు 32, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 70, కీరదోస 26, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 30, కంద 46, దేముడు చిక్కుడు 46, గోరు చిక్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండఉసిరి 64, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	574

చికెన్ ధరలు

బ్రాయిలర్

రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230

రాత్రి వేళల్లో యథేచ్ఛగా పెట్రోల్ చోరీ

- రోడ్డుపై పార్కు చేసిన ద్విచక్ర వాహనాల నుంచి తస్కరిస్తున్న కొందరు యువకులు
- చిన్న చోరీలే అన్న ఉద్దేశంతో ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాని బాధితులు
- ఫిర్యాదులు అందడం లేదనే సాకుతో పట్టించుకోని పోలీసులు



ఎంవీపీ కాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలో పలు చోట్ల రాత్రివేళల్లో పెట్రోలు చోరీ చేసే యువకుల సంఖ్య పెరిగిపోయింది. పోలీసులు పహారాపై అంతగా దృష్టి సారించకపోవడంతో వీరి ఆటలు కొంతకాలంగా నిరాటంకంగా సాగుతున్నాయి. ఎంవీపీ కాలనీలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల పెట్రోల్‌ను తరచూ చోరీ చేస్తున్నారు. చోరులు తెలివిగా.. ఒక్కోసారి ఒక్కో ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని, ఆయా ప్రాంతాల్లో తమ పని కానిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాలవాసులు ఏదో ఒకసారి అలా జరిగిందంటూ మిన్నకుండిపోతున్నారు. చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఉండడంతో, ఎవరు చేస్తున్నారో కూడా బయట పడుతోంది. రెండు, మూడు ద్విచక్ర వాహనాలపై అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో వీరు తిరుగుతున్నారు. రోడ్డు పక్క ఆపి ఉన్న వాహనాల నుంచి సులభంగా పెట్రోలు చోరీ చేస్తున్నారు. చెడు అలవాట్లకు బానిసలైన యువత డబ్బుల కోసం ఈ చోరీలకు పాల్పడుతున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. వీరి వద్ద లీటరు పరిమాణంలో నాలుగైదు సీసాలు ఉంచుకొని, వాటిని వాహనాల నుంచి చోరీ చేసిన పెట్రోల్‌తో నింపుకుని వెళ్లిపోతున్నారు. అయితే, ప్రజల నుంచి ఫిర్యాదులు లేవనే సాకుతో పోలీసులు అస్సలు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో నిఘా సరిగా ఉండకపోవడం, అర్ధరాత్రి యువకులు ఎందుకు తిరుగుతున్నారో పోలీసులు ఆరా తీయకపోవడంతో ఈ పెట్రోల్ దొంగతనాలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఇటీవల. ఎంవీపీ తొమ్మిదో సెక్టరులో జరిగిన పెట్రోలు దొంగతనంలో నలుగురు యువకులు ఉన్నట్టు సీసీ ఫుటేజీ పోలీసుల వద్దకు వచ్చింది. అయితే ఇందులో వాహన యజమానికి రూ వంద నుంచి రెండు వందల లోపే నష్టం జరుగుతుండటంతో వారు ఫిర్యాదు వరకూ రావడంలేదు. ఫిర్యాదు లేదనే కారణంతో పోలీసులూ పట్టించుకోవడం లేదు. వెరసి చోరీల పరంపర కొనసాగుతూనే ఉంది.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు.. పట్టించుకోని అధికారులు

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్


శ్రీకృష్ణాపురంలో ఫుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటు చేసిన వంట పరికరాలు


రోడ్డుపైనే క్యాటరింగ్ పనులునిర్వహిస్తున్న దృశ్యం

ఆరిలోవ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇదేదో రహస్యంగా జరిగే వ్యవహారం కాదు. ఆరుబయట ఆక్రమణల తంతు. అందరూ నడిచే దారి (ఫుట్‌పాత్)ని ఆక్రమించి దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నా అడ్డుకునేవారు లేరు.జీవీఎంసీ కమిషనర్ స్వయంగా గమనించి చర్యకు ఆదేశించినా వ్యాపారుల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందారో గాని కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు.

జీవీఎంసీ 13వ వార్డులో గల రామకృష్ణాపురంలో కేటరింగ్ నిర్వాహకులు ఫుట్‌పాత్‌లు ఆక్రమించి పాదచారులు నడవడానికి దారి లేకుండా వంట సామగ్రి వస్తువులను అడ్డంగా ఉంచారు. వంటలు కూడా దారిలోనే చేస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని, వారి ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని కమిషనర్ కింది స్థాయి అధికారులను ఆదేశించినా వారు గాని, వ్యాపారులు గానీ ఖాతరు చేయడం లేదు. దీంతో కమిషనర్ ఆదేశాల అమలు కావడం లేదు.

మరికొందరు రోడ్లపైనే కర్రల వ్యాపారం, వెల్డింగ్ పనులు కూడా చేస్తున్నారు. పాదచారులు నడిచి వెళ్తున్నప్పుడు వెల్డింగ్ చేస్తున్న వస్తువుల నుంచి నిప్పు రవ్వలు వారిపై పడుతున్నాయి. ఇకనైనా ఫుట్‌పాత్‌ల ఆక్రమణపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

గోతులు పూడ్చండి మహోప్రభో!

- యూసీడీ కోసం తవ్విన చోట సక్రమంగా పూడ్చకపోవడంతో ఇబ్బందులు



అప్పుఘర్ నుంచి ఎంవీపీ సర్కిల్‌కు వెళ్లే మార్గంలో అడ్డంగా ఏర్పడిన గొయ్యి

ఎంవీపీ కాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసే క్రమంలో పలు చోట్ల తవ్వినచోట పూర్తిగా పూడ్చకుండా వదిలేయడంతో ప్రయాణికులు, వాహనచోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుఘర్ నుంచి ఎంవీపీ సర్కిల్‌కు వెళ్లే మార్గంలో రహదారులపై గోతులు ఉన్నాయి. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు వీధుల్లో గోతులు తవ్వి, వాటిని ప్రధాన రహదారిపై ఉన్న ట్యాంకులకు అనుసంధానిస్తారు. అయితే ఈ గోతులను సక్రమంగా పూడ్చడం లేదు. దీంతో అక్కడ గోతులు ఏర్పడుతున్నాయి. తాత్కాలికంగా పూడ్చేటప్పుడు కూడా సరైన శ్రద్ధ చూపకపోవడంతో నడిచేవారి కాలు మడత పడి గాయాలపాలవుతున్నారు. వీధుల్లో కూడా యూజీడీ పైపులు అమర్చి చాలాకాలమైనా, తిరిగి రహదారిని పునరుద్ధరించకపోవడంతో ఆ ప్రాంతీయుల రాకపోకలకు సమస్యలు ఎదురవుతున్నాయి. జీవీఎంసీ 18వ వార్డు పరిధిలోని ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రమాదకరంగా రోడ్డు మాధ్యలో ఉన్న గొయ్యి

సమన్వయంతో సక్సెస్ చేద్దాం

- భాగస్వామ్య సదస్సుపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 14, 15తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సును సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. సదస్సు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లో పోలీసు కమిషనర్, జాయింట్ కలెక్టర్, డీసీపీలు, ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఇప్పటివరకు వివిధ శాఖల పరిధిలో పూర్తిచేసిన పనుల వివరాలను తెలుసుకున్నారు. సీఐఐ అధికారులతో కలిసి సమన్వయ లోపం లేకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈనెల 9వ తేదీలోగా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, స్పాట్‌రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేదన్నారు. అందుకు తగ్గట్టుగా సీఐఐ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సదస్సుకు, ముఖ్యమంత్రితో పాటు గవర్నర్, ఉపరాష్ట్రపతి పాల్గొనే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు సదస్సులో వివిధ సంస్కృతులు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.

భద్రతకు సహకరించాలి: సీపీ

భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి అనేక మంది ప్రముఖులు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం, సీఐఐ సహకరించాలనినగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కోరారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద సీఐఐ ప్రతినిధులుఉండాలని, ప్రతి ఒక్కరు ఫొటోతో కూడిన ఐడీ కార్డును ధరించాలని సూచించారు. రియల్ టైమ్ మానిటరింగ్‌కు అనుగుణంగా డ్యాష్ బోర్డుతో కూడిన వసతిని ఏర్పాటు చేయాలన్నారు. సదస్సులో పాల్గొనే ప్రతినిధులు, ఇతర అధికారుల వివరాలను ఈ నెల పదో తేదీలోగా తమ శాఖకు అందజేయాలని కోరారు.

పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి

- ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్



ప్రసంగిస్తున్న ఏయూ వీసీ రాజశేఖర్

విశాఖపట్నం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) సురక్షితమైన, స్థిరమైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఎయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ పరిశోధకులను, అధ్యాపకులను కోరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎలోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఐఓటీ భద్రతపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ప్రాజెక్టు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. డిజిటల్ యుగంలో ఐఓటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. సాంఖ్య టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ గోపీ కుమార్ బులుసు తెలుగు రాష్ట్రాల సాంకేతిక నైపుణ్యం, భాషా వారసత్వాన్ని వివరించారు. ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ఆచార్య కె .వెంకటరావు, ఆచార్య వల్లీ కుమారి, ఆచార్య ఎంశని, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీతో వృథాగా తాగునీరు

ఆరిలోవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో కేంద్ర కారాగారానికి, శ్రీకృష్ణాపురం గ్రామాలకు సరఫరా జగరుతున్న ప్రధాన పైపు లైన్‌ను నీరు లీక్ అవుతున్నది. దీని వాల్వ్ సరిగా బిగించక పోవడంతో తాగు నీరు వృథాగాపోతున్నది.


వృథాగా పోతున్న తాగునీరు

డి అడిక్షన్ సెంటర్‌లో 93 పోస్టుల భర్తీ

- జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్


విశాఖ కేంద్ర కారాగారం అధికారులతో మాట్లాడుతున్న డీఐజీ రవికిరణ్

ఆరిలోవ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారంలో కొతగా ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్‌లో వివిధ విధులు నిర్వహించేందుకు తాత్కాలిక విధానంలో 93ని నియమించినట్టు జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ తెలిపారు. ఈ నియామకం కోసం ఈ నెల 3 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, అకౌంటెంట్, క్లర్క్-కం-సైకాలజిస్ట్/ కౌన్సలర్, సామాజిక కార్యకర్త, మేల్ నర్సు, వార్డు బాయ్, పీర్ ఎడ్యుకేట్ పోస్టులను ఇంటర్వ్యూవలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. కోస్తాంధ్ర జైళ్ళ శాఖ డీఐజీ రిక్రూట్‌మెంట్ ఛైర్మెన్‌గా వ్యవహరించారు. బోర్డు సభ్యులుగా రాజమండ్రి జైలు పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్, విశాఖ కేంద్ర కారగారం పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, ప్రభుత్వ మానసిక వైద్యశాల పర్యవేక్షణాధికారి డాక్టర్ కేవీ రామిరెడ్డి, కేజీహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ జీ.వాసవీలత, జిల్లా సబ్ జైల్ అధికారి జి.వెంకటరమణ పాల్గొన్నట్టు విశాఖ కేంద్ర కారాగార పర్యవేక్షనాధికారి మహేష్‌బాబు తెలిపారు. ఈ రెండు రోజుల్లో డీఐజీ రవికిరణ్ ఈ కారాగార కేంద్రంలోని అన్ని బ్యారెక్స్‌లను పరిశీలించారు. అలాగే పలు రికార్డులను కూడా పరిశీలించారు.

ఘనంగా అమ్మవారి సారె పండుగ


పూజలు అందుకుంటున్న పైడితల్లి అమ్మవారు

మద్దిలపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : శివాజీపార్కు రోడ్డులో కొలువైయున్న వేపచెట్టు పైడితల్లి అమ్మవారికి సారె పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైకుంఠ చతుర్దశి పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు జరిపారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. మహిళలు కోలాటాలతో సందడి చేశారు. సాయంత్రం అమ్మవారిని సన్నాయిమేళాలతో పల్లకి సేవ, సారెతో గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపులో భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. కార్యవర్గ సభ్యులు పూజలను పర్యవేక్షించారు.

హోం స్టే నిర్వాహకులకు అవగాహన సదస్సు


అవగాహన కల్పిస్తున్న ప్రతినిధి


సదస్సుకు హాజరైన వివిధ శాఖల అధికారులు

సిరిపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో నగరంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం హోం స్టే నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో హోం స్టేలను నిర్వహిస్తోన్న 144 మంది ఈ సదస్సుకు హాజరయ్యారు. పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్, హోం స్టే నోడల్ మేనేజర్ రాజ్యలక్ష్మి, ఐటీ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, బీటిక్ ఏఈ శశికళ, జిల్లా టూరిజం, జీవీఎంసీ యూసీడీ అధికారులు పాల్గొన్నారు. హోం స్టే నిర్వహణకు ప్రభుత్వపరంగా రూపొందించిన విధి విధానాలును అధికారులు వివరించారు. హోం స్టే ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, గుర్తింపు ఉన్న హోం స్టేలకు ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి వివరించారు. నిబంధనల మేరకు హోంస్టేలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి తగిన ప్రోత్సాహకాలను అందిస్తున్నట్టు తెలిపారు. వీటిపై ఎలాంటి సమాచారం కావాలన్నా జిల్లా టూరిజం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పలువురు హోం స్టే నిర్వాహకులు లేవనెత్తిన సందేహాలను ఈ సందర్భంగా అధికారులు నివృత్తి చేశారు.

ప్రొఫెసర్ పావనమూర్తికి ఘన నివాళి

విశాఖపట్నం, నవంబరు 4: ఏయూ పొలిటికల్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ సి.పావనమూర్తి సంస్మరణ సభ మంగళవారం ఏయూ పొలిటికల్ సైన్స్ విభాగంలో జరిగింది. విభాగాధిపతి ఏలేటి ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రొఫెసర్ సి.పావనమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు మాట్లాడుతూ ఏయూ గొప్ప విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోయిందన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకు పావనమూర్తి విశేష సేవలు అందించారన్నారు. అంబేడ్కర్ భవన్ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. పేద దళితులకు ఆరిలోవ, మధురవాడ, సీతమ్మధార ప్రాంతాల్లో ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరు చేయించారన్నారు. మాజీ వైస్ చాన్సలర్ ఎ.ప్రసాదరావు, అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ కార్యదర్శి జేవీ ప్రభాకరరావు, పావనమూర్తి కుమార్తె ఆచార్య సి.ప్రజ్ఞ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రీసెర్చ్ స్కాలర్స్ డే


రిసెర్చ్ స్కాలర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు, విద్యార్థులు

విశాఖపట్నం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రీసెర్చ్ స్కాలర్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఐడీఎస్ డైరెక్టర్ ఎస్.గాలబ్, ఆచార్యులు సి.సాంబమూర్తి,బి లిల్లీ గ్రేస్ యూనైస్, డి.ఆశాలత, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల ఇష్టారాజ్యం : ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

వెంకోజీపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 15, 16వ వార్డుల్లోని స్టీల్‌ప్లాంటు ఖాళీ స్థలాలు మందుబాబులకు అడ్డాగా మారాయి. పట్టపగలే మందుబాబులు విచ్చలవిడిగా మద్యం తాగుతున్నారు. జీవీఎంసీ 15వ వార్డులోని హెచ్‌బీ కాలనీ ఉక్కు కళా వేదిక వద్ద కొందరు యువకులు బహిరంగంగానే మద్యం తాగుతూ అటువైపు వెళ్లే వారి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని పలువురు అంటున్నారు.

ఈ కళావేదికకు సమీపంలోనే స్కూల్, పార్కు, ఇళ్లు ఉన్నాయి. పట్టపగలే యువకులు ఇలా బరితెగించి మద్యం సేవిస్తుంటే వీరిని ఆపే నాథుడే కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే 16వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో గల అబ్దుల్ కలాం పార్కులోనూ కొందరు యువకులు పట్టపగలే మద్యం తాగుతూ దడ పుట్టిస్తున్నారని స్థానికులు, పార్కుకు వచ్చే సందర్శకులు అంటున్నారు. వీరు మద్యం తాగడమే కాకుండా తిన్న ఆహార పదార్థాలను వాకింగ్ ట్రాక్‌పై వేస్తున్నారని, సీసాలను పగులగొట్టి పడేస్తున్నారని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల చాలా ఇబ్బందిగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా మద్యం బాబులు రెచ్చిపోతున్నా ఎక్సైజ్ పోలీసులు గాని, పోలీసులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. ఇక్కడ జరిగే తంతంతమంతా తెలిసినా పోలీసుల ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మహిళలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో మద్యం తాగి ఆకతాయి చేష్టలకు పాల్పడే వారికి అడ్డే లేకుండా పోతోందని అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఈ సమస్యను పట్టించుకొని పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


ఖాళీ ప్రదేశంలో పట్టపగలే మద్యం తాగుతున్న యువకులు

కనకమహాలక్ష్మికి వైభవంగా లక్ష కుంకుమార్చనలు



కుంకుమార్చన చేస్తున్న వేదపండితులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బురుజుపేటలోని కనకమహాలక్ష్మి ఆలయంలో కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం లక్ష కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి నెలా మొదటి మంగళవారం అష్టదళ పద్మారాధన పూజలు నిర్వహించడం ఆనవాయితీ. వేద పండితులు, అర్చకులు, ఉభయదాతలు పెద్ద సంఖ్యలో భక్తులు పూజలలో పాల్గొన్నారు.

దివీస్ సంస్థ కుర్చీల వితరణ



అందజేసిన కుర్చీలతో కేజీహెచ్ అధికారులు, దివీస్ సంస్థ ప్రతినిధులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌కు రూ.2.5 లక్షల విలువ చేసే ముగ్గురు కూర్చునే (త్రీ సీటర్) 25 కుర్చీలను దివీస్ లేబొరేటరీ సంస్థ మంగళవారం అందజేసింది. తమ సీఎస్ఆర్ బాధ్యతలో భాగంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి వీటిని అప్పగించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు డాక్టర్ వాణి ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎంవో శ్రీహరి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

7న కోర్టు సినిమా ఉచిత ప్రదర్శన

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7న విశాఖ పౌరగ్రంథాలయంలో 'కోర్టు' సినిమా ప్రదర్శించనున్నట్టు వీఎఫ్ఎస్ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. నగరానికి చెందిన వర్ధమాన యువ సినిమా దర్శకుడు రామ్ జగదీష్‌తో ముఖాముఖి ఉంటుందని తెలిపారు. ఉదయం 9.30 నుంచి చిత్ర ప్రదర్శన, 11.15 నుంచి దర్శకునితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఉచిత చిత్ర ప్రదర్శనను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మత్స్యకారులకు సరుకుల పంపిణీ



సరుకుల బస్తా అందజేస్తున్న కందుల నాగరాజు

అల్లిపురం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా చేపల వేట నిషేధించడంతో మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించింది. 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను 32వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కందుల నాగరాజు ఏడుగురు మత్స్యకార కుటుంబాలకు అందజేశారు. మత్స్యకార కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఐ వీవీ రమణ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల తనిఖీ



నోట్ పుస్తకాలు తనిఖీ చేస్తున్న ఎంఈవోలు రామారావు, బాలామణి

అక్కయ్యపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 26వ వార్డు ఎన్జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను మంగళవారం సీతమ్మధార మండల విద్యాశాఖాధికారులు డి.రామారావు, బాలామణి సామాజిక తనిఖీ చేశారు. అచ్చు పుస్తకాల్లో ఉన్న పాఠాలను విద్యార్థులు నోట్ పుస్తకాల్లో రాసి, పూర్తి చేశారో లేదో, వాటిని ఉపాధ్యాయులు పరిశీలించారో లేదో తనిఖీ చేశారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి, సీఆర్పీ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూకంపం

... 5వ పేజీ తరువాయి

ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు వెల్లడించారు. 4.5 దాటితే భవనాలు ఊగడం, పగుళ్లు రావడం వంటివి జరుగుతాయన్నారు.

శబ్దాలకు కారణం అదే.?

సాధారణంగా భూకంపం సంభవించినపుడు పెద్దగా శబ్దాలు రావు. కానీ, కొన్ని సందర్భాల్లో భూకంప తరంగాలు ధ్వని తరంగాలు రూపంలోకి మారి శబ్దాలకు కారణమవుతాయి. మంగళవారం ఉదయం విశాఖ రీజియన్‌లో సంభవించిన భూకంపంతోపాటు శబ్దాలు రావ డానికి ఇదే కారణమై ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాఖ రీజియన్ భూకంపా లకు సంబంధించి డేంజర్ జోన్‌లో లేదని, కాబట్టి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు వెల్లడించారు.



ఆర్అండ్‌బి జంక్షన్ వద్ద ఎన్ఎస్‌టీఎల్ గోడపై వేసిన పెయింటింగ్స్



ఎయిర్‌పోర్ట్ నుంచి హైవే దారి పొడుగునా కొత్త పెయింటింగ్ అందాలు

ఉత్తర నియోజకవర్గ పరిధిలో హైవేకు సొబగులు

మురళీనగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిన్న, మొన్నటి వరకు నగరంలోని రహదారుల పక్కన దుమ్ము ధూళి పట్టిన గోడలు, రోడ్డు అంచులు కూడా కనిపించని రీతిలో ఇసుకతో కప్పేసి ఉండే పరిస్థితి.. నేడు అదే మార్గంలో ప్రయాణిస్తే చూపు తిప్పుకోనివ్వని రంగుల హంగులతో జిగేల్‌మంటున్నాయి. ఎయిర్‌పోర్టు నుంచి ఎన్ఏడీ కూడలి మీదుగా మద్దిలపాలెం వరకు, ఆపైన కూడా ఇదే మెరుపులు. నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ ప్రపంచస్థాయి భాగస్వామ్య సదస్సు పుణ్యమా! అని సొబగులు అద్దుతుండడంతో కొత్త కళ కనిపిస్తోంది. జీవీఎంసీ పర్యవేక్షణలో ప్రధాన రహదారి పొడుగునా శరవేగంగా మెరుగులద్దడం స్పష్టమైన మార్పును సూచిస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండడంతో దారులన్నీ సుందరంగా కనిపిస్తున్నాయి. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఆర్అండ్‌బీ జంక్షన్, ఊర్వశి జంక్షన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు దాటి తాటిచెట్లపాలెం మీదుగా న్యూకాలనీ వీఐపీ రోడ్డు నుంచి ఏయూ మైదానం వరకు కూడా పచ్చదనం, రోడ్ల నవీకరణ, మొక్కలు నాటడం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో నగరంలోకి ప్రవేశద్వారంలా ఉండే ఎన్ఏడీ జంక్షన్ దాటాక మరో ప్రధాన జంక్షన్ ఆర్అండ్‌బీ వద్ద హైవే దారిని ఆనుకొని ఉండే విశాలమైన 15 అడుగుల ఎత్తైన పొడవాటి ఎన్ఎస్‌టీఎల్ ప్రహరీ గోడను సుందరమైన పెయింటింగ్స్‌తో ఆకర్షణీయంగా మార్చారు. డివైడర్లు, హైవే గ్రీనరీలో కొత్త అందాలు చేకూరుస్తూ మొక్కలు నాటుతున్నారు. పనిలో పనిగా రోడ్లు బాగుపడుతున్నాయి. రంగురంగుల పెయింటింగ్స్‌తో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి హైవే ప్రాంతాలు కొత్తశోభను సంతరించుకున్నాయి. పారిశుధ్య పనులకు కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ హైవే రోడ్డును అద్దంలా మార్చేశారు. ఈ మార్గంలో వివిధ వాహనాల్లో ప్రయాణిస్తున్నవారు కొద్ది రోజుల్లో కనిపించిన మార్పు చూసి అచ్చెరువొందుతున్నారు. పెయింటింగ్ కళాకారులకు, శ్రమజీవులకు చేతినిండా పని దొరికి ఉపాధిమార్గం దొరికినట్లయ్యింది. 'సుందర విశాఖ'ను నినాదానికే పరిమితం చేయకుండా నిరంతరం ఇలాగే కొనసాగించాలని నగరవాసులు కోరుకుంటున్నారు. మరో పది రోజుల్లో సదస్సు జరగనుండడంతో విద్యుత్ కాంతులు, మరిన్ని సొబగులతో నగరవీధులు జిగేల్‌మనడం ఖాయం.

అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో ఉన్నత స్థానానికి చేరాలి

▸▸ప్రభుత్వ మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థినులకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు హితవు

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే (స్వాగత దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు డాక్టర్ వేపాడ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని, అబ్దుల్ కలాం వంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలోని మైక్రోబయాలజీ ప్రొఫెసర్ మజ్జి భారతి మాట్లాడుతూ భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థినులలో ఐక్యత పెంపునకు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన సంప్రదాయాన్ని సూచిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ప్రిన్సిపాల్ మంజుల తదితరులు

క్రీడాకారిణుల ప్రతిభ గర్వకారణం



వాలీబాల్ క్రీడాకారిణులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

సీతమ్మధార, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులను ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అభినందించారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం తనను కలిసిన విశాఖ జట్టు క్రీడాకారిణులను ఆయన సత్కరించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విశాఖపట్నం జట్టు ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ విశాఖ యువతులు ప్రతిభ చాటడం గర్వకారణమని, క్రీడలు మనసుకు ఉల్లాసం కలిగించడమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, సమష్టి భావనను పెంపొందిస్తాయన్నారు. జాతీయ స్థాయిలోనూ రాణించి రాష్ట్రం గౌరవం పెంచాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులను సత్కరించి మిఠాయిలు తినిపించారు. స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధి సత్యనారాయణ, కోచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈత పోటీల్లో చిన్నారుల ప్రతిభ



పతకాలు సాధించిన చిన్నారులు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సబ్ జూనియర్ బాలురు, బాలికల ఈత (స్విమ్మింగ్) చాంపియన్‌షిప్ టోర్నీలో జీవీఎంసీ ఆక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులోని ఎస్-3 అకాడమీ చిన్నారులు పతకాలు సాధించారు. జీవీఎంసీ సమకూర్చిన ఆధునిక సదుపాయాలు సద్వినియోగం చేసుకున్న చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి విశాఖ క్రీడారంగానికి ఖ్యాతి తెచ్చేలా పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి టోర్నీకి అర్హత పొందారని ఎస్-3 స్విమ్మింగ్ అకాడమీ నిర్వాహకులు సహాని పేర్కొన్నారు.

పతకాలు సాధించిన చిన్నారులు

గ్రూప్-4 బాలికల విభాగంలో మన్విత 100మీ. ఫ్రీ స్టైల్, 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీ. ఐఎంలో స్వర్ణ పతకాలు, 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం సాధించగా, అభిజ్ఞ 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజతం, 100 మీ., 200 మీ. ఫ్రీ స్టైల్‌లో కాంస్య పతకాలు సాధించారు. గ్రూప్-5 బాలుర విభాగంలో రుహాన్ 50మీ. ఫ్రీస్టైల్‌లో రజతం, 50 మీ. బ్యాక్ స్ట్రోక్, 50మీ. బటర్ ఫ్లైలో కాంస్య పతకాలు....బాలికల విభాగంలో సంహిత 50 మీ. ఫ్రీ స్టైల్, 50మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకాలు కైవసం చేసుకున్నారు. మోక్ష 50మీ. బటర్ ఫ్లైలో రజతం; రిషిక 50 మీ. ఫ్రీ స్టైల్‌లో స్వర్ణ పతకం, 50 మీ. బ్యాక్ స్ట్రోక్, 50మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకాలు; స్వాతి 100మీ. బటర్ ఫ్లైలో రజతం, 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం సాధించారు.

బజార్లకు కార్తీక పౌర్ణమి కళ

కంచరపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి పర్వదినం నేపథ్యంలో మంగళవారం పూజా సామగ్రి కొనుగోలుదారులతో బజార్లు రద్దీగా కనిపించాయి. కంచరపాలెం మెట్టు, రైతుబజారు, ఊర్వశి జంక్షన్, తాటిచెట్లపాలెం బజార్లు రద్దీగా మారాయి. మెట్టు వద్ద పౌర్ణమి పూజలకు అవసరయ్యే అన్ని వస్తువులు లభ్యంకావడంతో కంచరపాలెం పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేశారు. మంగళవారం సెలవు అయినప్పటికీ రైతు బజారును తెరవడంతో వినియోగదారులు హాజరై కొనుగోళ్లు చేశారు.

నేడు జ్వాలాతోరణం

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాబాగార్డెన్స్‌లోని శివరామకృష్ణ దేవాలయ చరిత్రలో తొలిసారి కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఈవో డి.సురేష్‌బాబ తెలిపారు.

ఘనంగా ఎఫ్‌సీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



ట్రోఫీతో నిర్వాహకులు కరణ్ అశోక్‌కుమార్, భార్గవ్

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పోర్టు అథారిటీ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఫ్రెండ్స్ క్రికెట్ లీగ్ (ఎఫ్‌సీఎల్) టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఈ నెల 27 వరకు జరగనున్న ఈ టోర్నీలో 12 ఫ్రాంఛైజ్‌లకు చెందిన వైజాగ్ బుల్స్, దయారామ్ రాయల్స్, ద ఈగల్ బాయ్స్, సూపర్ టాసెర్స్, బిబి కింగ్స్, హైఫై డైమండ్, స్వాన్ సూపర్ స్ట్రైకర్స్, హెచ్‌సీపీ బ్లాస్టర్స్, సోనా సూపర్‌కింగ్స్, కోచర్, అవెంజర్స్, హై ఫ్లైయర్స్ జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. సందీప్ అశోక్‌కుమార్ స్మారకార్థం, అతని సోదరుడు కరణ్ అశోక్‌కుమార్ మూడేళ్ల నుంచి క్రమం తప్పకుండా ఎఫ్‌సీఎల్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తూ నగరంలో జిల్లా, రాష్ట్ర స్థాయి క్రికెటర్లతోపాటు ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నారు. ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్న ఈ టోర్నీకి నగరంలోని భార్గవ్ కాఫూజ్, రాజేష్ ఎలైట్ స్పోర్ట్స్, సంజయ్ స్పోర్ట్స్‌స్టైబ్ వంటి సంస్థలు సహకారం అందిస్తున్నాయి. ట్రోఫీ ఆవిష్కరణలో నిర్వాహకులు కరణ్ అశోక్‌కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు



కంటిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

కంచరపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు మంగళవారం నేత్ర పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ ప్రారంభించి మాట్లాడారు. అన్ని అవయవాల్లో కళ్లు చాలా ప్రధానమైనవని, వాటిని నిరంతరం కాపాడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా పాటించాలని కోరారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం, జీవన శైలిలో మార్పులతో కంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ బ్రాంచిల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. విభాగాధిపతి డా.ఎస్.ప్రశాంతి కుమారి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వాసన్ ఐ కేర్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే బీజేఎంఎస్ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ హోమ్‌గార్డ్స్, ఏపీఎంఈపీఎంఏ ఉద్యోగులు, ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పనిచేస్తుందని బీజేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మిరెడ్డి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేఎంఎస్ కేంద్ర నాయకుల దిశానిర్దేశం మేరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వండాని శ్రీనివాసరావు మాట్లాడుతూ హోంగార్డ్స్ రిటైర్ అయిన తరువాత వారి జీవనోపాధికి తగినంత ఆర్థిక భద్రత ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. యర్రా రఘునాథకుమార్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా భవన నిర్మాణ సామగ్రి



గాంధీనగర్‌లో రహదారిపై భవన నిర్మాణ సామగ్రి ఉంచి పనులు చేపడుతున్న దృశ్యం

అధికారులకు స్థానికుల ఫిర్యాదు

సీతమ్మధార, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు గాంధీనగర్‌లో భవన నిర్మాణం చేపడుతున్నవారు రహదారిని ఆక్రమించి పనులు చేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రజలు రాకపోకలు సాగనివ్వకుండా ఇసుక, కాంక్రీట్ పిక్క, ఇనుప రాడ్లు వేసి స్థానికులకు ఇబ్బంది పెడుతున్నారు. మంగళవారం కాంక్రీట్ మిక్సింగ్ లారీలను వరుసగా ఉంచి పాదచారులు సైతం వెళ్లడానికి వీలు లేకుండా చేయడంపై పలువురు రుసరుసలాడుతున్నారు. రాకపోకలను అడ్డుకోవడమేమిటని పలువురు వారితో వాగ్వాదానికి దిగారు. నిర్మాణదారులు దురుసుగా సమాధానం చెప్పడంతో స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

గోవధ!

... 5వ పేజీ తరువాయి

చేస్తే జంతు క్రూరత్వ నిరోధక చట్టం-1977 కింద కఠినమైన చర్యలు తీసుకునే అధికారం పోలీస్, ప్రజారోగ్యశాఖ అధికారులకు అప్పగించింది. కానీ ఆయా శాఖల అధికారులు ఎందుచేతనో అనధికార కబేళాలు, గోవధకు అడ్డుకట్ట వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో దుకాణం నుంచి పోలీసులు, జీవీఎంసీ అధికారులకు భారీగా మామూళ్లు అందడం వల్లే చర్యలకు వెనుకాడుతున్నారని ఆరోపిస్తున్నారు.

గోవులను వధించడం నేరం

ఎక్కడైనా గోవులను వధించడం తీవ్రమైన నేరం. నగరంలో మారికవలసలో మాత్రమే కబేళాకు అనుమతి ఉంది. అక్కడ కూడా గోవులను వధించడం నిషేధం. నగరంలో కొందరు పశుమాంసం విక్రయించడానికి ట్రేడ్ లైసెన్స్ తీసుకుని కబేళా నిర్వహిస్తున్నట్టు తెలిసింది. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. త్వరలోనే కమిషనర్ అనుమతితో పోలీసుల సహాయం తీసుకుని అనధికార కబేళాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తాం. నిర్వాహకులు ఎంతటివారైనా కేసులు నమోదుచేస్తాం. పశుమాంసం విక్రయించేవారు విధిగా మారికవలస నుంచి మాత్రమే మాంసం తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇళ్లలో పశువులను వధిస్తే నీరు, పరిసరాలు కలుషితమై అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అలాంటివారికి ముకుతాడు వేస్తాం.

డాక్టర్ రవిరాజు, జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి

ఏయూలో ఎందుకిలా!?

... 5వ పేజీ తరువాయి

విభాగానికి కేటాయించాలని కోరుతూ మంగళవారం పలువురు విద్యార్థులు వీసీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.

అప్పుడు మౌనమేలా.?

గతంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులను కలిసేందుకు కూడా అవకాశం ఉండేది కాదు. వీసీ కార్యాలయం ఎదుట ఇనుప కంచెలు (గ్రిల్స్) ఉండేవి. అప్పుడు ఏ విద్యార్థి సంఘం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శశిభూషణ్ ఇన్‌చార్జి వీసీగా ఉన్న సమయంలో ఆ ఇనుప గ్రిల్స్‌ను తొలగించారు. ఇక ఆరోగ్య కేంద్రం అత్యంత దారుణ స్థితికి చేరుకోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణం. అయితే గత ప్రభుత్వ హయాంలో ఎవరూ ప్రశ్నించే సాహసం చేయలేకపోయారు. కానీ, ఇప్పుడు ఏదో ఒక సమస్యపై ఆందోళనలకు దిగుతుండడం క్యాంపస్‌లో చర్చనీయాంశంగా మారింది. క్యాంపస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలనే వాదన వినిపిస్తోంది.

కొండారెడ్డి కాల్‌డేటా సేకరణ

... 5వ పేజీ తరువాయి

కూడా వచ్చే నెలలో ఉందని, యువజననేత ఏర్పాటుచేసిన స్థాయిలోనే పార్టీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని, అందుకోసమే భారీగా డ్రగ్స్‌ను తెప్పించినట్టున్నాడని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కొండారెడ్డితోపాటు పద్మనాభం వద్ద రిసార్టులో పార్టీ ఇచ్చినట్టు అనుమానిస్తున్న నేత కాల్‌డేటా ఆధారంగా వారితో సంబంధాలు కలిగి వున్న నేతలు, అనుమానితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. కాల్‌డేటా వచ్చిన తర్వాత వాటిని విశ్లేషించి అనుమానితుల జాబితాను తయారుచేసిన తర్వాత కొండారెడ్డి, గీత్‌చరణ్, హర్షవర్ధన్‌నాయుడును కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్నారు. కాల్‌డేటాలోని వివరాలు, కస్టడీలో వారిచ్చే సమాధానాలు, వివరణ ఆధారంగా డ్రగ్స్ వినియోగం, విక్రయంతో సంబంధాలు కలిగివున్నట్టు భావించే వారిని విచారించాలని నిర్ణయించారు. దీంతో కొండారెడ్డి, ఉత్తరాంధ్ర యువజన విభాగంలో ముఖ్య పదవిలో ఉన్న నేతతో సంబంధాలు కలిగివున్న నేతల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్యను ఎలా ఎదుర్కొనవచ్చుననే దానిపై న్యాయవాదులతో చర్చిస్తున్నట్టు తెలిసింది.

లీజుకు నో

... 5వ పేజీ తరువాయి

ఇవ్వకుండా సొంతంగా అభివృద్ధి చేయాలని కూడా నిశ్చయించారు. ఏ విధంగా దీనిపై ముందుకువెళ్లాలనే అంశంపై తదుపరి చర్చించాలని తీర్మానం చేశారు.

పెట్రోల్ బంకులు కూడా సొంతంగానే..

విశాఖపట్నం-భీమిలి మార్గంలో అప్పుఘర్ వద్ద మాత్రమే పెట్రోల్ బంక్ ఉంది. భీమిలి వరకూ ఇంకెక్కడా లేదు. ఈ నేపథ్యంలో రుషికొండలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఆయిల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి. ప్రేమ సమాజం భూములు రహదారిని ఆనుకొని ఎక్కువ విస్తీర్ణంలో ఉండడంతో హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ కంపెనీలు తమకు భూములు లీజుకు కావాలని వేర్వేరుగా లేఖలు రాశాయి. అక్కడ మార్కెట్ రేటు ప్రకారం అద్దె ఇస్తామని, దీర్ఘకాలం లీజుకు కావాలని కోరాయి. దీనిపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. భూములు ఎవరికీ లీజుకు ఇవ్వకూడదని నిర్ణయించినందున, ఆయిల్ కంపెనీలకు కూడా ఆ జాబితాలోకి వస్తాయని కొందరు గుర్తుచేశారు. ప్రేమసమాజం స్వచ్ఛంద సంస్థ కాబట్టి, 95 ఏళ్లుగా నడుస్తున్నందున, ఆ విభాగంలో సంస్థకు పెట్రోల్ బంక్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేయాలని నిర్ణయించారు. ఆ విధంగా సొంతంగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకుంటే పలువురికి ఉపాధితో పాటు, ఆదాయం కూడా వస్తుందని చర్చ జరిగింది.

దాతల ఆశయం ప్రకారమే భూముల వినియోగం

ప్రేమ సమాజానికి దాతలు పెద్ద మనసుతో భూములు ఇచ్చారని, వాటిని ఆ ప్రకారమే ఉపయోగిస్తామని కార్యవర్గం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. లీజు విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేసింది. సంస్థకు రుషికొండలో 47.33 ఎకరాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధి వి.మోహన్‌రావు తెలిపారు. కార్యవర్గం ఎవరి ప్రలోభాలకు తలొగ్గదని పేర్కొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు

... 5వ పేజీ తరువాయి

ఆలయ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్కా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తును పెట్టుకొని ట్రాఫిక్ మళ్లింపు, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి గురు, శుక్ర, శనివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆయా రోజులకు ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఉండాలన్నారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు సీసీ టీవీ కెమెరాలు పెట్టుకోవాలన్నారు. నిత్యాన్నదానం, ప్రసాదాల కౌంటర్లలో తగిన మంది సిబ్బందిని నియమించాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో ఆలయం సమీపాన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రసాదాల నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని హెచ్చరించారు. ప్రతి గురువారం ఆ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుల రూట్‌ను మార్చాలని సూచించారు. ఏర్పాట్లపై ముందుగానే అన్ని శాఖల అధికారులు కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలన్నారు.

వైదిక కమిటీ నిర్ణయం మేరకు

భక్తులే నేరుగా అమ్మవారికి అభిషేకాలు చేసి, పసుపు, కుంకుమలు సమర్పించే ఆచారంపై సమావేశంలో చర్చ జరిగింది. వారిని అలా అనుమతిస్తే రద్దీకి తగినట్టుగా దర్శనాలు కల్పించడం ఆలస్యం అవుతుందని ఈఓ శోభారాణి అన్నారు. భక్తులు తీసుకువచ్చిన పసుపు, కుంకుమలను ఉద్యోగులు, వలంటీర్లు తీసుకొని అమ్మవారికి సమర్పించేలా చూస్తామన్నారు. దీనిపై వైదిక కమిటీ సూచనలు తీసుకొని ఆ ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కేటాయించిన సమయాల్లోనే దర్శనాలు: ఈఓ శోభారాణి

మార్గశిర మాసోత్సవాల్లో నాలుగు గురువారాలు (నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీలు) వస్తాయని ఆ రోజుల్లో వీవీఐపీలు దర్శనాల కోసం కేటాయించిన సమయాల్లోనే రావాలని ఈఓ శోభారాణి సూచించారు. ఆయా రోజుల్లో తెల్లవారుజామున 2.30 గంటలకే దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. సాధారణ రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి దర్శనాలు ఉంటాయన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ జగన్నాథస్వామి ఆలయం వద్ద ఉదయం 11 గంటల నుంచి అన్నదాన వితరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఈఈ సీహెచ్‌వీ రమణ, ఏఈఓ రాజేంద్ర, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు



అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం రెండో మంగళవారాన్ని పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెంలోని శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వర దేవాలయంలో వేంచేసియున్న లింగేశ్వరుడు, నాగదేవత సహిత సుబ్రహ్మణ్య స్వామికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తుల గోత్ర నామాలను చదివి, వారు తీసుకువచ్చిన పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార, పసుపు, కుంకుమలతో భక్తులతో స్వయంగా సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు చేయించారు. తెల్లవారు జాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్టీఎస్ రోడ్డులో వెలగని వీధి దీపాలు



వాహనాల వెలుగు తప్ప అంధకారంలో బీఆర్టీఎస్ రోడ్డు

ఆరిలోవ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో గల బీఆర్టీఎస్ రోడ్డులో వీధిలైట్లు వెలగక పోవడంతో రోడ్డంతా అంధకారం నెలకొంటోంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణిస్తున్నవాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. కేవలం వాహనాల వెలుగులోనే పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారు. కేంద్ర కారాగారం నుంచి పైనాపిల్ కాలనీ వరకు లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా ఉంటోంది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా వీధి లైట్లు వెలి గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సినిమా గైడ్

- **బైసన్** : శారదా,
- **తమ్మా** : రమాదేవి
- **డూడ్** : శరత్, శ్రీరామా, లీలామహల్, శ్రీకన్య, ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **క్రాంప్** : సంగం, కామేశ్వరి, వెంకటేశ్వర-1, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం),
- **ఓజీ** కిన్నెర, కామేశ్వరి, శ్రీకన్య హైవెన్-3, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య,
- **మిరాయి**: సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 30, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 52, బెండకాయలు 54, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 48, ఆనపకాయ 30, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 36, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 92, అల్లం (పాతది) 70, బరబాటి 48, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 54, దోస కాయలు 32, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 70, కీరదోస 26, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 30, కంద 46, దేముడు చిక్కుడు 46, గోరు చిక్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండఉసిరి 64, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	574

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230

రాత్రి వేళల్లో యథేచ్ఛగా పెట్రోల్ చోరీ

- రోడ్డుపై పార్కు చేసిన ద్విచక్ర వాహనాల నుంచి తస్కరిస్తున్న కొందరు యువకులు
- చిన్న చోరీలే అన్న ఉద్దేశంతో ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాని బాధితులు
- ఫిర్యాదులు అందడం లేదనే సాకుతో పట్టించుకోని పోలీసులు



ఎంవీపీ కాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలో పలు చోట్ల రాత్రివేళల్లో పెట్రోలు చోరీ చేసే యువకుల సంఖ్య పెరిగిపోయింది. పోలీసులు పహారాపై అంతగా దృష్టి సారించకపోవడంతో వీరి ఆటలు కొంతకాలంగా నిరాటంకంగా సాగుతున్నాయి. ఎంవీపీ కాలనీలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల పెట్రోల్‌ను తరచూ చోరీ చేస్తున్నారు. చోరులు తెలివిగా.. ఒక్కోసారి ఒక్కో ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని, ఆయా ప్రాంతాల్లో తమ పని కానిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాలవాసులు ఏదో ఒకసారి అలా జరిగిందంటూ మిన్నకుండిపోతున్నారు. చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఉండడంతో, ఎవరు చేస్తున్నారో కూడా బయట పడుతోంది. రెండు, మూడు ద్విచక్ర వాహనాలపై అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో వీరు తిరుగుతున్నారు. రోడ్డు పక్క ఆపి ఉన్న వాహనాల నుంచి సులభంగా పెట్రోలు చోరీ చేస్తున్నారు. చెడు అలవాట్లకు బానిసలైన యువత డబ్బుల కోసం ఈ చోరీలకు పాల్పడుతున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. వీరి వద్ద లీటరు పరిమాణంలో నాలుగైదు సీసాలు ఉంచుకొని, వాటిని వాహనాల నుంచి చోరీ చేసిన పెట్రోల్‌తో నింపుకుని వెళ్లిపోతున్నారు. అయితే, ప్రజల నుంచి ఫిర్యాదులు లేవనే సాకుతో పోలీసులు అస్సలు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో నిఘా సరిగా ఉండకపోవడం, అర్ధరాత్రి యువకులు ఎందుకు తిరుగుతున్నారో పోలీసులు ఆరా తీయకపోవడంతో ఈ పెట్రోల్ దొంగతనాలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఇటీవల. ఎంవీపీ తొమ్మిదో సెక్టరులో జరిగిన పెట్రోలు దొంగతనంలో నలుగురు యువకులు ఉన్నట్టు సీసీ ఫుటేజీ పోలీసుల వద్దకు వచ్చింది. అయితే ఇందులో వాహన యజమానికి రూ వంద నుంచి రెండు వందల లోపే నష్టం జరుగుతుండటంతో వారు ఫిర్యాదు వరకూ రావడంలేదు. ఫిర్యాదు లేదనే కారణంతో పోలీసులూ పట్టించుకోవడం లేదు. వెరసి చోరీల పరంపర కొనసాగుతూనే ఉంది.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు.. పట్టించుకోని అధికారులు

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్



శ్రీకృష్ణాపురంలో ఫుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటు చేసిన వంట పరికరాలు



రోడ్డుపైనే క్యాటరింగ్ పనులునిర్వహిస్తున్న దృశ్యం

ఆరిలోవ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇదేదో రహస్యంగా జరిగే వ్యవహారం కాదు. ఆరుబయట ఆక్రమణల తంతు. అందరూ నడిచే దారి (ఫుట్‌పాత్)ని ఆక్రమించి దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నా అడ్డుకునేవారు లేరు.జీవీఎంసీ కమిషనర్ స్వయంగా గమనించి చర్యకు ఆదేశించినా వ్యాపారుల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందారో గాని కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు.

జీవీఎంసీ 13వ వార్డులో గల రామకృష్ణాపురంలో కేటరింగ్ నిర్వాహకులు ఫుట్‌పాత్‌లు ఆక్రమించి పాదచారులు నడవడానికి దారి లేకుండా వంట సామగ్రి వస్తువులను అడ్డంగా ఉంచారు. వంటలు కూడా దారిలోనే చేస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని, వారి ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని కమిషనర్ కింది స్థాయి అధికారులను ఆదేశించినా వారు గాని, వ్యాపారులు గానీ ఖాతరు చేయడం లేదు. దీంతో కమిషనర్ ఆదేశాల అమలు కావడం లేదు.

మరికొందరు రోడ్లపైనే కర్రల వ్యాపారం, వెల్డింగ్ పనులు కూడా చేస్తున్నారు. పాదచారులు నడిచి వెళ్తున్నప్పుడు వెల్డింగ్ చేస్తున్న వస్తువుల నుంచి నిప్పు రవ్వలు వారిపై పడుతున్నాయి. ఇకనైనా ఫుట్‌పాత్‌ల ఆక్రమణపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

గోతులు పూడ్చండి మహోప్రభో!

- యూజీడీ కోసం తవ్విన చోట సక్రమంగా పూడ్చకపోవడంతో ఇబ్బందులు



అప్పుఘర్ నుంచి ఎంవీపీ సర్కిల్‌కు వెళ్లే మార్గంలో అడ్డంగా ఏర్పడిన గొయ్యి

ఎంవీపీ కాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసే క్రమంలో పలు చోట్ల తవ్వినచోట పూర్తిగా పూడ్చకుండా వదిలేయడంతో ప్రయాణికులు, వాహనచోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుఘర్ నుంచి ఎంవీపీ సర్కిల్‌కు వెళ్లే మార్గంలో రహదారులపై గోతులు ఉన్నాయి. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు వీధుల్లో గోతులు తవ్వి, వాటిని ప్రధాన రహదారిపై ఉన్న ట్యాంకులకు అనుసంధానిస్తారు. అయితే ఈ గోతులను సక్రమంగా పూడ్చడం లేదు. దీంతో అక్కడ గోతులు ఏర్పడుతున్నాయి. తాత్కాలికంగా పూడ్చేటప్పుడు కూడా సరైన శ్రద్ధ చూపకపోవడంతో నడిచేవారి కాలు మడత పడి గాయాలపాలవుతున్నారు. వీధుల్లో కూడా యూజీడీ పైపులు అమర్చి చాలాకాలమైనా, తిరిగి రహదారిని పునరుద్ధరించకపోవడంతో ఆ ప్రాంతీయుల రాకపోకలకు సమస్యలు ఎదురవుతున్నాయి. జీవీఎంసీ 18వ వార్డు పరిధిలోని ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో ఉన్న గొయ్యి

సమన్వయంతో సక్సెస్ చేద్దాం

- భాగస్వామ్య సదస్సుపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 14, 15తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సును సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. సదస్సు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లో పోలీసు కమిషనర్, జాయింట్ కలెక్టర్, డీసీపీలు, ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఇప్పటివరకు వివిధ శాఖల పరిధిలో పూర్తిచేసిన పనుల వివరాలను తెలుసుకున్నారు. సీఐఐ అధికారులతో కలిసి సమన్వయ లోపం లేకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈనెల 9వ తేదీలోగా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, స్పాట్‌రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేదన్నారు. అందుకు తగ్గట్టుగా సీఐఐ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సదస్సుకు, ముఖ్యమంత్రితో పాటు గవర్నర్, ఉపరాష్ట్రపతి పాల్గొనే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు సదస్సులో వివిధ సంస్కృతులు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.

భద్రతకు సహకరించాలి: సీపీ

భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి అనేక మంది ప్రముఖులు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం, సీఐఐ సహకరించాలనినగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కోరారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద సీఐఐ ప్రతినిధులుఉండాలని, ప్రతి ఒక్కరు ఫొటోతో కూడిన ఐడీ కార్డును ధరించాలని సూచించారు. రియల్ టైమ్ మానిటరింగ్‌కు అనుగుణంగా డ్యాష్ బోర్డుతో కూడిన వసతిని ఏర్పాటు చేయాలన్నారు. సదస్సులో పాల్గొనే ప్రతినిధులు, ఇతర అధికారుల వివరాలను ఈ నెల పదో తేదీలోగా తమ శాఖకు అందజేయాలని కోరారు.

పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి

- ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్



ప్రసంగిస్తున్న ఏయూ వీసీ రాజశేఖర్

విశాఖపట్నం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) సురక్షితమైన, స్థిరమైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఎయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ పరిశోధకులను, అధ్యాపకులను కోరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎలోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఐఓటీ భద్రతపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ప్రాజెక్టు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. డిజిటల్ యుగంలో ఐఓటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. సాంఖ్య టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ గోపీ కుమార్ బులుసు తెలుగు రాష్ట్రాల సాంకేతిక నైపుణ్యం, భాషా వారసత్వాన్ని వివరించారు. పొఫెసర్ జి.శశిభూషణరావు, ఆచార్య కె .వెంకటరావు, ఆచార్య వల్లీ కుమారి, ఆచార్య ఎంశని, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీతో వృథాగా తాగునీరు



వృథాగా పోతున్న తాగునీరు

ఆరిలోవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో కేంద్ర కారాగారానికి, శ్రీకృష్ణాపురం గ్రామాలకు సరఫరా జగరుతున్న ప్రధాన పైపు లైన్‌ను నీరు లీక్ ఆవుతున్నది, దీని వాల్వ్ సరిగా బిగించక పోవడంతో తాగు నీరు వృథాగాపోతున్నది.

బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల ఇష్టారాజ్యం : ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

వెంకోజీపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 15, 16వ వార్డుల్లోని స్టీల్‌ప్లాంటు ఖాళీ స్థలాలు మందుబాబులకు అడ్డాగా మారాయి. పట్టపగలే మందుబాబులు విచ్చలవిడిగా మద్యం తాగుతున్నారు. జీవీఎంసీ 15వ వార్డులోని హెచ్‌బీ కాలనీ ఉక్కు కళా వేదిక వద్ద కొందరు యువకులు బహిరంగంగానే మద్యం తాగుతూ అటువైపు వెళ్లే వారి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని పలువురు అంటున్నారు.

ఈ కళావేదికకు సమీపంలోనే స్కూల్, పార్కు, ఇళ్లు ఉన్నాయి. పట్టపగలే యువకులు ఇలా బలితెగించి మద్యం సేవిస్తుంటే వీరిని ఆపే నాథుడే కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే 16వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో గల అబ్దుల్ కలాం పార్కులోనూ కొందరు యువకులు పట్టపగలే మద్యం తాగుతూ దడ పుట్టిస్తున్నారని స్థానికులు, పార్కుకు వచ్చే సందర్శకులు అంటున్నారు. వీరు మద్యం తాగడమే కాకుండా తిన్న ఆహార పదార్థాలను వాకింగ్ ట్రాక్‌పై వేస్తున్నారని, సీసాలను పగులగొట్టి పడేస్తున్నారని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల చాలా ఇబ్బందిగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా మద్యం బాబులు రెచ్చిపోతున్నా ఎక్సైజ్ పోలీసులు గాని, పోలీసులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. ఇక్కడ జరిగే తంతంతమంతా తెలిసినా పోలీసుల ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మహిళలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో మద్యం తాగి ఆకతాయి చేష్టలకు పాల్పడే వారికి అడ్డే లేకుండా పోతోందని అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఈ సమస్యను పట్టించుకొని పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



ఖాళీ ప్రదేశంలో పట్టపగలే మద్యం తాగుతున్న యువకులు

డి అడిక్షన్ సెంటర్‌లో 93 పోస్టుల భర్తీ

- జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్



విశాఖ కేంద్ర కారాగారం అధికారులతో మాట్లాడుతున్న డీఐజీ రవికిరణ్

ఆరిలోవ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారంలో కొతగా ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్‌లో వివిధ విధులు నిర్వహించేందుకు తాత్కాలిక విధానంలో 93ని నియమించినట్టు జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ తెలిపారు. ఈ నియామకం కోసం ఈ నెల 3 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, అకౌంటెంట్, క్లర్క్-కం-సైకాలజిస్ట్/ కౌన్సలర్, సామాజిక కార్యకర్త, మేల్ నర్సు, వార్డు బాయ్, పీర్ ఎడ్యుకేట్ పోస్టులను ఇంటర్వ్యూవలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. కోస్తాంధ్ర జైళ్ళ శాఖ డీఐజీ రిక్రూట్‌మెంట్ ఛైర్మెన్‌గా వ్యవహరించారు. బోర్డు సభ్యులుగా రాజమండ్రి జైలు పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్, విశాఖ కేంద్ర కారగారం పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, ప్రభుత్వ మానసిక వైద్యశాల పర్యవేక్షణాధికారి డాక్టర్ కేవీ రామిరెడ్డి, కేజీహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.వాసవీలత, జిల్లా సబ్ జైల్ అధికారి జి.వెంకటరమణ పాల్గొన్నట్టు విశాఖ కేంద్ర కారాగార పర్యవేక్షనాధికారి మహేష్‌బాబు తెలిపారు. ఈ రెండు రోజుల్లో డీఐజీ రవికిరణ్ ఈ కారాగార కేంద్రంలోని అన్ని బ్యారెక్స్‌లను పరిశీలించారు. అలాగే పలు రికార్డులను కూడా పరిశీలించారు.

ఘనంగా అమ్మవారి సారె పండుగ

మద్దిలపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : శివాజీపార్కు రోడ్డులో కొలువైయున్న వేపచెట్టు పైడితల్లి అమ్మవారికి సారె పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైకుంఠ చతుర్దశి పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు జరిపారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. మహిళలు కోలాటాలతో సందడి చేశారు. సాయంత్రం అమ్మవారిని సన్నాయిమేళాలతో పల్లకి సేవ, సారెతో గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపులో భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. కార్యవర్గ సభ్యులు పూజలను పర్యవేక్షించారు.



పూజలు అందుకుంటున్న పైడితల్లి అమ్మవారు

హోం స్టే నిర్వాహకులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధి



సదస్సుకు హాజరైన వివిధ శాఖల అధికారులు

సిరిపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో నగరంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం హోం స్టే నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో హోం స్టేలను నిర్వహిస్తోన్న 144 మంది ఈ సదస్సుకు హాజరయ్యారు. పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్, హోం స్టే నోడల్ మేనేజర్ రాజ్యలక్ష్మి, ఐటీ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, బీటిక్ ఏఈ శశికళ, జిల్లా టూరిజం, జీవీఎంసీ యూసీడీ అధికారులు పాల్గొన్నారు. హోం స్టే నిర్వహణకు ప్రభుత్వపరంగా రూపొందించిన విధి విధానాలును అధికారులు వివరించారు. హోం స్టే ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, గుర్తింపు ఉన్న హోం స్టేలకు ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి వివరించారు. నిబంధనల మేరకు హోంస్టేలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి తగిన ప్రోత్సాహకాలను అందిస్తున్నట్టు తెలిపారు. వీటిపై ఎలాంటి సమాచారం కావాలన్నా జిల్లా టూరిజం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పలువురు హోం స్టే నిర్వాహకులు లేవనెత్తిన సందేహాలను ఈ సందర్భంగా అధికారులు నివృత్తి చేశారు.

ప్రొఫెసర్ పావనమూర్తికి ఘన నివాళి

విశాఖపట్నం, నవంబరు 4: ఏయూ పొలిటికల్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ సి.పావనమూర్తి సంస్మరణ సభ మంగళవారం ఏయూ పొలిటికల్ సైన్స్ విభాగంలో జరిగింది. విభాగాధిపతి ఏలేటి ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రొఫెసర్ సి.పావనమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు మాట్లాడుతూ ఏయూ గొప్ప విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోయిందన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకు పావనమూర్తి విశేష సేవలు అందించారన్నారు. అంబేడ్కర్ భవన్ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. పేద దళితులకు ఆరిలోవ, మధురవాడ, సీతమ్మధార ప్రాంతాల్లో ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరు చేయించారన్నారు. మాజీ వైస్ చాన్సలర్ ఎ.ప్రసాదరావు, అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ కార్యదర్శి జేవీ ప్రభాకరరావు, పావనమూర్తి కుమార్తె ఆచార్య సి.ప్రజ్ఞ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రీసెర్చ్ స్కాలర్స్ డే



రిసెర్చ్ స్కాలర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు, విద్యార్థులు

విశాఖపట్నం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రీసెర్చ్ స్కాలర్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఐడీఎస్ డైరెక్టర్ ఎస్.గాలబ్, ఆచార్యులు సి.సాంబమూర్తి,బి లిల్లీ గ్రేస్ యూనైస్, డి.ఆశాలత, తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి వైభవంగా లక్ష కుంకుమార్చనలు


కుంకుమార్చన చేస్తున్న వేదపండితులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బురుజుపేటలోని కనకమహాలక్ష్మి ఆలయంలో కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం లక్ష కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి నెలా మొదటి మంగళవారం అష్టదళ పద్మారాధన పూజలు నిర్వహించడం ఆనవాయితీ. వేద పండితులు, అర్చకులు, ఉభయదాతలు పెద్ద సంఖ్యలో భక్తులు పూజలలో పాల్గొన్నారు.

దివీస్ సంస్థ కుర్చీల వితరణ


అందజేసిన కుర్చీలతో కేజీహెచ్ అధికారులు, దివీస్ సంస్థ ప్రతినిధులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌కు రూ.2.5 లక్షల విలువ చేసే ముగ్గురు కూర్చునే (త్రీ సీటర్) 25 కుర్చీలను దివీస్ లేబొరేటరీ సంస్థ మంగళవారం అందజేసింది. తమ సీఎస్ఆర్ బాధ్యతలో భాగంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి వీటిని అప్పగించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు డాక్టర్ వాణి ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎంవో శ్రీహరి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

7న కోర్టు సినిమా ఉచిత ప్రదర్శన

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7న విశాఖ పౌరగ్రంథాలయంలో 'కోర్టు' సినిమా ప్రదర్శించనున్నట్టు వీఎఫ్ఎస్ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. నగరానికి చెందిన వర్ధమాన యువ సినిమా దర్శకుడు రామ్ జగదీష్‌తో ముఖాముఖి ఉంటుందని తెలిపారు. ఉదయం 9.30 నుంచి చిత్ర ప్రదర్శన, 11.15 నుంచి దర్శకునితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఉచిత చిత్ర ప్రదర్శనను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మత్స్యకారులకు సరుకుల పంపిణీ


సరుకుల బస్తా అందజేస్తున్న కందుల నాగరాజు

అల్లిపురం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా చేపల వేట నిషేధించడంతో మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించింది. 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను 32వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కందుల నాగరాజు ఏడుగురు మత్స్యకార కుటుంబాలకు అందజేశారు. మత్స్యకార కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఐ వీవీ రమణ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల తనిఖీ


నోట్ పుస్తకాలు తనిఖీ చేస్తున్న ఎంఈవోలు రామారావు, బాలామణి

అక్కయ్యపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను మంగళవారం సీతమ్మధార మండల విద్యాశాఖాధికారులు డి.రామారావు, బాలామణి సామాజిక తనిఖీ చేశారు. అచ్చు పుస్తకాల్లో ఉన్న పాఠాలను విద్యార్థులు నోట్ పుస్తకాల్లో రాసి, పూర్తి చేశారో లేదో, వాటిని ఉపాధ్యాయులు పరిశీలించారో లేదో తనిఖీ చేశారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి, సీఆర్పీ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూకంపం

... 5వ పేజీ తరువాయి

ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు వెల్లడించారు. 4.5 దాటితే భవనాలు ఊగడం, పగుళ్లు రావడం వంటివి జరుగుతాయన్నారు.

శబ్దాలకు కారణం అదే.?

సాధారణంగా భూకంపం సంభవించినప్పుడు పెద్దగా శబ్దాలు రావు. కానీ, కొన్ని సందర్భాల్లో భూకంప తరంగాలు ధ్వని తరంగాలు రూపంలోకి మారి శబ్దాలకు కారణమవుతాయి. మంగళవారం ఉదయం విశాఖ రీజియన్‌లో సంభవించిన భూకంపంతోపాటు శబ్దాలు రావ డానికి ఇదే కారణమై ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాఖ రీజియన్ భూకంపా లకు సంబంధించి డేంజర్ జోన్‌లో లేదని, కాబట్టి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏయూ భూ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు వెల్లడించారు.



ఆర్అండ్‌బి జంక్షన్ వద్ద ఎస్ఎస్‌టీఎల్ గోడపై వేసినపెయింటింగ్స్


ఎయిర్‌పోర్ట్ నుంచి హైవే దారి పొడుగునా కొత్త పెయింటింగ్ అందాలు

ఉత్తర నియోజకవర్గ పరిధిలో హైవేకు సొబగులు

మురళీనగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిన్న, మొన్నటి వరకు నగరంలోని రహదారుల పక్కన దుమ్ము ధూళి పట్టిన గోడలు, రోడ్డు అంచులు కూడా కనిపించని రీతిలో ఇసుకతో కప్పేసి ఉండే పరిస్థితి. నేడు అదే మార్గంలో ప్రయాణిస్తే చూపు తిప్పుకోనివ్వని రంగుల హంగులతో జిగేల్‌మంటున్నాయి. ఎయిర్‌పోర్టు నుంచి ఎన్ఏడీ కూడలి మీదుగా మద్దిలపాలెం వరకు, ఆపైన కూడా ఇదే మెరుపులు. నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ ప్రపంచస్థాయి భాగస్వామ్య సదస్సు పుణ్యమా! అని సొబగులు అద్దుతుండడంతో కొత్త కళ కనిపిస్తోంది. జీవీఎంసీ పర్యవేక్షణలో ప్రధాన రహదారి పొడుగునా శరవేగంగా మెరుగులద్దడం స్పష్టమైన మార్పును సూచిస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండడంతో దారులన్నీ సుందరంగా కనిపిస్తున్నాయి. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఆర్అండ్‌బీ జంక్షన్, ఊర్వశి జంక్షన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు దాటి తాటిచెట్లపాలెం మీదుగా న్యూకాలనీ వీఐపీ రోడ్డు నుంచి ఏయూ మైదానం వరకు కూడా పచ్చదనం, రోడ్ల నవీకరణ, మొక్కలు నాటడం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో నగరంలోకి ప్రవేశద్వారంలా ఉండే ఎన్ఏడీ జంక్షన్ దాటాక మరో ప్రధాన జంక్షన్ ఆర్అండ్‌బీ వద్ద హైవే దారిని ఆనుకొని ఉండే విశాలమైన 15 అడుగుల ఎత్తైన పొడవాటి ఎస్ఎస్‌టీఎల్ ప్రహరీ గోడను సుందరమైన పెయింటింగ్స్‌తో ఆకర్షణీయంగా మార్చారు. డివైడర్లు, హైవే గ్రీనరీలో కొత్త అందాలు చేకూరుస్తూ మొక్కలు నాటుతున్నారు. పనిలో పనిగా రోడ్లు బాగుపడుతున్నాయి. రంగురంగుల పెయింటింగ్స్‌తో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి హైవే ప్రాంతాలు కొత్తశోభను సంతరించుకున్నాయి. పారిశుధ్య పనులకు కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ హైవే రోడ్డును అద్దంలా మార్చేశారు. ఈ మార్గంలో వివిధ వాహనాల్లో ప్రయాణిస్తున్నవారు కొద్ది రోజుల్లో కనిపించిన మార్పు చూసి అచ్చెరువొందుతున్నారు. పెయింటింగ్ కళాకారులకు, శ్రమజీవులకు చేతినిండా పని దొరికి ఉపాధిమార్గం దొరికినట్లయ్యింది. 'సుందర విశాఖ'ను నినాదానికే పరిమితం చేయకుండా నిరంతరం ఇలాగే కొనసాగించాలని నగరవాసులు కోరుకుంటున్నారు. మరో పది రోజుల్లో సదస్సు జరగనుండడంతో విద్యుత్ కాంతులు, మరిన్ని సొబగులతో నగరవీధులు జిగేల్‌మనడం ఖాయం.

అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో ఉన్నత స్థానానికి చేరాలి

▸▸ ప్రభుత్వ మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థినులకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు హితవు


మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ప్రిన్సిపాల్ మంజుల తదితరులు

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే (స్వాగత దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు డాక్టర్ వేపాడ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని, అబ్దుల్ కలాం వంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలోని మైక్రోబయాలజీ ప్రొఫెసర్ మజ్జి భారతి మాట్లాడుతూ భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థినులలో ఐక్యత పెంపునకు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన సంప్రదాయాన్ని సూచిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారిణుల ప్రతిభ గర్వకారణం


వాలీబాల్ క్రీడాకారిణులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

సీతమ్మధార, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులను ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అభినందించారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం తనను కలిసిన విశాఖ జట్టు క్రీడాకారిణులను ఆయన సత్కరించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విశాఖపట్నం జట్టు ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ విశాఖ యువతులు ప్రతిభ చాటడం గర్వకారణమని, క్రీడలు మనసుకు ఉల్లాసం కలిగించడమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, సమష్టి భావనను పెంపొందిస్తాయన్నారు. జాతీయ స్థాయిలోనూ రాణించి రాష్ట్రం గౌరవం పెంచాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులను సత్కరించి మిఠాయిలు తినిపించారు. స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధి సత్యనారాయణ, కోచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈత పోటీల్లో చిన్నారుల ప్రతిభ


పతకాలు సాధించిన చిన్నారులు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సబ్ జూనియర్ బాలురు, బాలికల ఈత (స్విమ్మింగ్) చాంపియన్‌షిప్ టోర్నీలో జీవీఎంసీ ఆక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులోని ఎస్-3 అకాడమీ చిన్నారులు పతకాలు సాధించారు. జీవీఎంసీ సమకూర్చిన ఆధునిక సదుపాయాలు సద్వినియోగం చేసుకున్న చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి విశాఖ క్రీడారంగానికి ఖ్యాతి తెచ్చేలా పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి టోర్నీకి అర్హత పొందారని ఎస్-3 స్విమ్మింగ్ అకాడమీ నిర్వాహకులు సహాని పేర్కొన్నారు.

పతకాలు సాధించిన చిన్నారులు

గ్రూప్-4 బాలికల విభాగంలో మన్విత 100మీ. ఫ్రీ స్టైల్, 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీ. ఐఎంలో స్వర్ణ పతకాలు, 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం సాధించగా, అభిజ్ఞ 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజతం, 100 మీ., 200 మీ. ఫ్రీ స్టైల్‌లో కాంస్య పతకాలు సాధించారు. గ్రూప్-5 బాలుర విభాగంలో రుహాన్ 50మీ. ఫ్రీస్టైల్‌లో రజతం, 50 మీ. బ్యాక్ స్ట్రోక్, 50మీ. బటర్ ఫ్లైలో కాంస్య పతకాలు...బాలికల విభాగంలో సంహిత 50 మీ. ఫ్రీ స్టైల్, 50మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకాలు కైవసం చేసుకున్నారు. మోక్ష 50మీ. బటర్ ఫ్లైలో రజతం; రిషిక 50 మీ. ఫ్రీ స్టైల్‌లో స్వర్ణ పతకం, 50 మీ. బ్యాక్ స్ట్రోక్, 50మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకాలు; స్వాతి 100మీ. బటర్ ఫ్లైలో రజతం, 100మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం సాధించారు.

బజార్లకు కార్తీక పౌర్ణమి కళ

కంచరపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి పర్వదినం నేపథ్యంలో మంగళవారం పూజా సామగ్రి కొనుగోలుదారులతో బజార్లు రద్దీగా కనిపించాయి. కంచరపాలెం మెట్టు, రైతుబజారు, ఊర్వశి జంక్షన్, తాటిచెట్లపాలెం బజార్లు రద్దీగా మారాయి. మెట్టు వద్ద పౌర్ణమి పూజలకు అవసరయ్యే అన్ని వస్తువులు లభ్యంకావడంతో కంచరపాలెం పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేశారు. మంగళవారం సెలవు అయినప్పటికీ రైతు బజారును తెరవడంతో వినియోగదారులు హాజరై కొనుగోళ్లు చేశారు.

నేడు జ్వాలాతోరణం

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాబాగార్డెన్స్‌లోని శివరామకృష్ణ దేవాలయ చరిత్రలో తొలిసారి కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఈవో డి.సురేష్‌బాబు తెలిపారు.

ఘనంగా ఎఫ్‌సీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం


ట్రోఫీతో నిర్వాహకులు కరణ్ అశోక్‌కుమార్, భార్గవ్

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పోర్టు అథారిటీ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఫ్రెండ్స్ క్రికెట్ లీగ్ (ఎఫ్‌సీఎల్) టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఈ నెల 27 వరకు జరగనున్న ఈ టోర్నీలో 12 ఫ్రాంచైజ్‌లకు చెందిన వైజాగ్ బుల్స్, దయారామ్ రాయల్స్ ద ఈగల్ బాయ్స్ సూపర్ టాసెర్స్ బిబి కింగ్స్, హైఫై డైమండ్, స్వాన్ సూపర్ స్ట్రైకర్స్, హెచ్‌సీపీ బ్లాస్టర్స్, సోనా సూపర్‌కింగ్స్ కోచర్, అవెంజర్స్, హై ఫ్లైయర్స్ జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. సందీప్ అశోక్‌కుమార్ స్మారకార్థం, అతని సోదరుడు కరణ్ అశోక్‌కుమార్ మూడేళ్ల నుంచి క్రమం తప్పకుండా ఎఫ్‌సీఎల్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తూ నగరంలో జిల్లా, రాష్ట్ర స్థాయి క్రికెటర్లతోపాటు ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నారు. ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్న ఈ టోర్నీకి నగరంలోని భార్గవ్ కాఫూజ్, రాజేష్ ఎలైట్ స్పోర్ట్స్, సంజయ్ స్పోర్ట్స్‌స్టైల్ వంటి సంస్థలు సహకారం అందిస్తున్నాయి. ట్రోఫీ ఆవిష్కరణలో నిర్వాహకులు కరణ్ అశోక్‌కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు


కంటిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

కంచరపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు మంగళవారం నేత్ర పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ ప్రారంభించి మాట్లాడారు. అన్ని అవయవాల్లో కళ్లు చాలా ప్రధానమైనవని, వాటిని నిరంతరం కాపాడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా పాటించాలని కోరారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం, జీవన శైలిలో మార్పులతో కంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ బ్రాంచిల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. విభాగాధిపతి డా.ఎస్.ప్రశాంతి కుమారి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వాసన్ ఐ కేర్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే బీజేఎంఎస్ లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

డాబాగార్డెన్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ హోమ్‌గార్డ్స్, ఏపీఎంఈపీఎంఏ ఉద్యోగులు, ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పనిచేస్తుందని బీజేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మిరెడ్డి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేఎంఎస్ కేంద్ర నాయకుల దిశానిర్దేశం మేరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వండాని శ్రీనివాసరావు మాట్లాడుతూ హోంగార్డ్స్ రిటైర్ అయిన తరువాత వారి జీవనోపాధికి తగినంత ఆర్థిక భద్రత ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. యర్రా రఘునాథకుమార్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా భవన నిర్మాణ సామగ్రి


గాంధీనగర్‌లో రహదారిపై భవన నిర్మాణ సామగ్రి ఉంచి పనులు చేపడుతున్న దృశ్యం

అధికారులకు స్థానికుల ఫిర్యాదు

సీతమ్మధార, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు గాంధీనగర్‌లో భవన నిర్మాణం చేపడుతున్నవారు రహదారిని ఆక్రమించి పనులు చేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రజలు రాకపోకలు సాగనివ్వకుండా ఇసుక, కాంక్రీట్ పిక్క, ఇనుప రాడ్లు వేసి స్థానికులకు ఇబ్బంది పెడుతున్నారు. మంగళవారం కాంక్రీట్ మిక్సింగ్ లారీలను వరుసగా ఉంచి పాదచారులు సైతం వెళ్లడానికి వీలు లేకుండా చేయడంపై పలువురు రుసరుసలాడుతున్నారు. రాకపోకలను అడ్డుకోవడమేమిటని పలువురు వారితో వాగ్వాదానికి దిగారు. నిర్మాణదారులు దురుసుగా సమాధానం చెప్పడంతో స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

గోవధ!

... 5వ పేజీ తరువాయి

చేస్తే జంతు క్రూరత్వ నిరోధక చట్టం-1977 కింద కఠినమైన చర్యలు తీసుకునే అధికారం పోలీస్, ప్రజారోగ్యశాఖ అధికారులకు అప్పగించింది. కానీ ఆయా శాఖల అధికారులు ఎందుచేతనో అనధికార కబేళాలు, గోవధకు అడ్డుకట్ట వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో దుకాణం నుంచి పోలీసులు, జీవీఎంసీ అధికారులకు భారీగా మామూళ్లు అందడం వల్లే చర్యలకు వెనుకాడుతున్నారని ఆరోపిస్తున్నారు.

గోవులను వధించడం నేరం

ఎక్కడైనా గోవులను వధించడం తీవ్రమైన నేరం. నగరంలో మారికవలసలో మాత్రమే కబేళాకు అనుమతి ఉంది. అక్కడ కూడా గోవులను వధించడం నిషేధం. నగరంలో కొందరు పశుమాంసం విక్రయించడానికి ట్రేడ్ లైసెన్స్ తీసుకుని కబేళా నిర్వహిస్తున్నట్టు తెలిసింది. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. త్వరలోనే కమిషనర్ అనుమతితో పోలీసుల సహాయం తీసుకుని అనధికార కబేళాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తాం. నిర్వాహకులు ఎంతటివారైనా కేసులు నమోదుచేస్తాం. పశుమాంసం విక్రయించేవారు విధిగా మారికవలస నుంచి మాత్రమే మాంసం తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇళ్లలో పశువులను వధిస్తే నీరు, పరిసరాలు కలుషితమై అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అలాంటివారికి ముకుతాడు వేస్తాం.

డాక్టర్ రవిరాజు, జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి

ఏయూలో ఎందుకిలా!?

... 5వ పేజీ తరువాయి

విభాగానికి కేటాయించాలని కోరుతూ మంగళవారం పలువురు విద్యార్థులు వీసీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.

అప్పుడు మౌనమేలా.?

గతంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులను కలిసేందుకు కూడా అవకాశం ఉండేది కాదు. వీసీ కార్యాలయం ఎదుట ఇనుప కంచెలు (గ్రిల్స్) ఉండేవి. అప్పుడు ఏ విద్యార్థి సంఘం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శశిభూషణ్ ఇన్‌చార్జి వీసీగా ఉన్న సమయంలో ఆ ఇనుప గ్రిల్స్‌ను తొలగించారు. ఇక ఆరోగ్య కేంద్రం అత్యంత దారుణ స్థితికి చేరుకోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణం. అయితే గత ప్రభుత్వ హయాంలో ఎవరూ ప్రశ్నించే సాహసం చేయలేకపోయారు. కానీ, ఇప్పుడు ఏదో ఒక సమస్యపై ఆందోళనలకు దిగుతుండడం క్యాంపస్‌లో చర్చనీయాంశంగా మారింది. క్యాంపస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలనే వాదన వినిపిస్తోంది.

కొండారెడ్డి కాల్‌డేటా సేకరణ

... 5వ పేజీ తరువాయి

కూడా వచ్చే నెలలో ఉందని, యువజననేత ఏర్పాటుచేసిన స్థాయిలోనే పార్టీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని, అందుకోసమే భారీగా డ్రగ్స్‌ను తెప్పించినట్టున్నాడని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కొండారెడ్డితోపాటు పద్మనాభం వద్ద రిసార్టులో పార్టీ ఇచ్చినట్టు అనుమానిస్తున్న నేత కాల్‌డేటా ఆధారంగా వారితో సంబంధాలు కలిగి వున్న నేతలు, అనుమానితులను గుర్తించేపనిలో పోలీసులు ఉన్నారు. కాల్‌డేటా వచ్చిన తర్వాత వాటిని విశ్లేషించి అనుమానితుల జాబితాను తయారుచేసిన తర్వాత కొండారెడ్డి, గీత్‌చరణ్, హర్షవర్ధన్‌నాయుడును కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్నారు. కాల్‌డేటాలోని వివరాలు, కస్టడీలో వారిచ్చే సమాధానాలు, వివరణ ఆధారంగా డ్రగ్స్ వినియోగం, విక్రయంతో సంబంధాలు కలిగివున్నట్టు భావించే వారిని విచారించాలని నిర్ణయించారు. దీంతో కొండారెడ్డి, ఉత్తరాంధ్ర యువజన విభాగంలో ముఖ్య పదవిలో ఉన్న నేతతో సంబంధాలు కలిగివున్న నేతల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్యను ఎలా ఎదుర్కొనవచ్చుననే దానిపై న్యాయవాదులతో చర్చిస్తున్నట్టు తెలిసింది.

లీజుకు నో

... 5వ పేజీ తరువాయి

ఇవ్వకుండా సొంతంగా అభివృద్ధి చేయాలని కూడా నిశ్చయించారు. ఏ విధంగా దీనిపై ముందుకువెళ్లాలనే అంశంపై తదుపరి చర్చించాలని తీర్మానం చేశారు.

పెట్రోల్ బంకులు కూడా సొంతంగానే..

విశాఖపట్నం-భీమిలి మార్గంలో అప్పుఘర్ వద్ద మాత్రమే పెట్రోల్ బంక్ ఉంది. భీమిలి వరకూ ఇంకెక్కడా లేదు. ఈ నేపథ్యంలో రుషికొండలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఆయిల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి. ప్రేమ సమాజం భూములు రహదారిని ఆనుకొని ఎక్కువ విస్తీర్ణంలో ఉండడంతో హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ కంపెనీలు తమకు భూములు లీజుకు కావాలని వేర్వేరుగా లేఖలు రాశాయి. అక్కడ మార్కెట్ రేటు ప్రకారం అద్దె ఇస్తామని, దీర్ఘకాలం లీజుకు కావాలని కోరాయి. దీనిపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. భూములు ఎవరికీ లీజుకు ఇవ్వకూడదని నిర్ణయించినందున, ఆయిల్ కంపెనీలకు కూడా ఆ జాబితాలోకి వస్తాయని కొందరు గుర్తుచేశారు. ప్రేమసమాజం స్వచ్ఛంద సంస్థ కాబట్టి, 95 ఏళ్లుగా నడుస్తున్నందున, ఆ విభాగంలో సంస్థకు పెట్రోల్ బంక్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేయాలని నిర్ణయించారు. ఆ విధంగా సొంతంగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకుంటే పలువురికి ఉపాధితో పాటు, ఆదాయం కూడా వస్తుందని చర్చ జరిగింది.

దాతల ఆశయం ప్రకారమే భూముల వినియోగం

ప్రేమ సమాజానికి దాతలు పెద్ద మనసుతో భూములు ఇచ్చారని, వాటిని ఆ ప్రకారమే ఉపయోగిస్తామని కార్యవర్గం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. లీజు విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేసింది. సంస్థకు రుషికొండలో 47.33 ఎకరాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధి వి.మోహన్‌రావు తెలిపారు. కార్యవర్గం ఎవరి ప్రలోభాలకు తలొగ్గదని పేర్కొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు

... 5వ పేజీ తరువాయి

ఆలయ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్కా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తును పెట్టుకొని ట్రాఫిక్ మళ్లింపు, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి గురు, శుక్ర, శనివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆయా రోజులకు ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఉండాలన్నారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు సీసీ టీవీ కెమెరాలు పెట్టుకోవాలన్నారు. నిత్యాన్నదానం, ప్రసాదాల కౌంటర్లలో తగిన మంది సిబ్బందిని నియమించాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో ఆలయం సమీపాన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రసాదాల నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని హెచ్చరించారు. ప్రతి గురువారం ఆ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుల రూట్‌ను మార్చాలని సూచించారు. ఏర్పాట్లపై ముందుగానే అన్ని శాఖల అధికారులు కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలన్నారు.

వైదిక కమిటీ నిర్ణయం మేరకు

భక్తులే నేరుగా అమ్మవారికి అభిషేకాలు చేసి, పసుపు, కుంకుమలు సమర్పించే ఆచారంపై సమావేశంలో చర్చ జరిగింది. వారిని అలా అనుమతిస్తే రద్దీకి తగినట్టుగా దర్శనాలు కల్పించడం ఆలస్యం అవుతుందని ఈఓ శోభారాణి అన్నారు. భక్తులు తీసుకువచ్చిన పసుపు, కుంకుమలను ఉద్యోగులు, వలంటీర్లు తీసుకొని అమ్మవారికి సమర్పించేలా చూస్తామన్నారు. దీనిపై వైదిక కమిటీ సూచనలు తీసుకొని ఆ ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కేటాయించిన సమయాల్లోనే దర్శనాలు: ఈఓ శోభారాణి

మార్గశిర మాసోత్సవాల్లో నాలుగు గురువారాలు (నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీలు) వస్తాయని ఆ రోజుల్లో వీవీఐపీలు దర్శనాల కోసం కేటాయించిన సమయాల్లోనే రావాలని ఈఓ శోభారాణి సూచించారు. ఆయా రోజుల్లో తెల్లవారుజామున 2.30 గంటలకే దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. సాధారణ రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి దర్శనాలు ఉంటాయన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ జగన్నాథస్వామి ఆలయం వద్ద ఉదయం 11 గంటల నుంచి అన్నదాన వితరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఈఈ సీహెచ్‌వీ రమణ, ఏఈఓ రాజేంద్ర, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు లక్ష దీపారాధన

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగ బుధవారం లక్ష దీపారాధన నిర్వహించను న్నామని ఆలయ కమిటీ కార్యదర్శి కేఎస్ఎన్. రావు తెలిపారు. సాయంత్రం 6:30 గంట లకు ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

నేడు గిరి ప్రదక్షిణ

స్టీల్‌ప్లాంటు వెంకటేశ్వర స్వామి ఆలయం లో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడూ సాయంత్రం నిర్వహించేవారమని, అయితే ఈ సారి సాయంత్రం ఆలయ ప్రాంగణంలో విశేష పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో ఉదయం 6 గంటల నుంచి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తామని తెలిపారు.

ఆహార పొట్లాల పంపిణీ

అగనంపూడి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి సత్రం జంక్షన్‌లో మంగళవారం బొర్రమాంబ పారాయణ సమితి ప్రతినిధులు అనాథలు, యాచకులు, వృద్ధులకు ఆహార పొట్లాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి ఆర్గనైజర్ చిత్తా రామారావు మాట్లాడుతూ సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా దాతల సాయంతో ప్రతి వారం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

వాయుపుత్రునికి పూజలు

అగనంపూడి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి సిగ్నల్ జంక్షన్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని, నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. పరసర ప్రాంత గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

బాధిత కుటుంబానికి సరకుల వితరణ

అగనంపూడి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి స్థానిక ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ సర్వీసెస్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానబోయినపాలెంలో నివాసముంటున్న బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ సర్వీసెస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

అగనంపూడి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ సహకారంతో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. అనంతరం వారికి పలు సూచలను ఇచ్చారు. అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఖనిజ లవణ మిశ్రమాలను అందజేశారు. అలాగే లేగ దూడలకు నట్ల నివారణ మందులు, కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు.

సినిమా గైడ్

- **మాస్ జాతర** : జగదాంబ, శరత్, కామేశ్వరి, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **బైసన్** : శారదా,
- **తమ్మా** : రమాదేవి
- **డ్యూడ్** : శ్రీరామా, లీలామహల్, శ్రీకన్య ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), శ్రీకన్య (గాజువాక)
- **క్రాంప్** : సంగం, వెంకటేశ్వర-1, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం),
- **ఓజీ** కిన్నెర, కామేశ్వరి, శ్రీకన్య హెవెన్-3, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య
- **మిరాయి**: సౌజన్య(గోపాలపట్నం), ,

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 30, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 52, బెండకాయలు 54, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 48, ఆనపకాయ 30, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 36, బంగాళదుంపలు 20, అరటికాయ (పె)7, మునక్కాడలు(కిలో)92,అల్లం(పాతది) 70, బరబాటి 48,ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 54, దోస కాయలు 32, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 70, కీరదోస 26, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు32, కంద 46, గోరుచిక్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండ ఉసిరి 64, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడి ద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడిఅల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	574

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230



అత్యాధునిక మెడికల్ లేబొరేటరీ



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఆరోగ్య కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఫార్మశీ

మత్స్యకారుల ఆరోగ్య ప్రదాయని

- గంగవరం పీహెచ్‌సీలో అత్యాధునిక లేబొరేటరీతో పరీక్షల నిర్వహణ
- నిత్యం అందుబాటులో వైద్యులు

పెదగంట్యాడ, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం గంగవరంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం మత్స్యకారులకు ఆరోగ్యప్రదాయనిగా నిలుస్తోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించిన అన్నిరకాల వైద్యసేవలు ఇక్కడ లభిస్తున్నాయి. గంగవరం, పల్లిపాలెం, జాలరి పల్లిపాలెం, చినపాలెం మత్స్యకార గ్రామాలకు చెందిన ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లగా వైద్య సేవలు పొందుతున్నారు. ఇక్కడ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కాకముందు ఈ నాలుగు గ్రామాల్లో ఎవరికీ ఏం రోగం వచ్చినా పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి, వడ్లపూడి వైద్యవిధాన పరిషత్తుకు వెళ్లేవారు. ఈ పరిస్థితులు గమనించిన ప్రభుత్వం ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తగినంత మంది సిబ్బందిని నియమించింది. ఎవరికి ఎటువంటి వైద్యసహాయం కావాలన్నా ఈ పీహెచ్‌సీకి వస్తున్నారు. రోజుకు సగటున 70 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నట్టు ఆరోగ్యకేంద్రం రికార్డులు వెల్లడిస్తున్నాయి.

అన్నిరకాల మందుల లభ్యం

గంగవరంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యంలో అన్ని రకాల మందులతో కూడిన ఫార్మశీ ఉంది. సీజన్లు మారినప్పుడు మత్స్యకార గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయి. ఎక్కువ మంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. వాటిని నియంత్రించేందుకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నట్టు వైద్య సిబ్బంది తెలిపారు.

అత్యాధునిక మెడికల్ ల్యాబ్

ఆరోగ్యకేంద్రంలో అత్యాధునిక మెడికల్ లేబొరేటరీ ఉంది. హెమోగ్లోబిన్, కంప్లీట్ బ్లడ్ కౌంట్, యూరిన్ మైక్రోస్కోపీ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ టెస్టులు, గర్భనిర్ధారణ ఇలా మొత్తం 54 రకాల పరీక్షలు ఇక్కడ చేస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ల్యాబ్‌టెక్నీషియన్ అందుబాటులో ఉంటున్నారు.

అన్ని సౌకర్యాలతో వార్డు

ఈ ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన 20 పడకల వార్డు ఉంది. రోగులకు సెలైన్లు ఎక్కించేందుకు, మందులిచ్చిన అనంతరం రోగులను కొంత సమయం ఉంచేందుకు, చెకప్ అనంతరం గర్భిణులు విశ్రమించేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు. ఎక్కువ మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్, ఇతర సీజనల్ వ్యాధులకు గురైన వారిని ఇక్కడే ఉంచి చికిత్స చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయ్



మత్స్యకార గ్రామాల్లో ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆశకార్యకర్తలు, హెల్త్ వర్కర్లు, ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు ఈ మత్స్యకారల గ్రామాల్లో సర్వే నిర్వహించి, రోగులను గుర్తించి, ఆరోగ్యకేంద్రానికి పంపిస్తున్నారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్య లోపం వల్లే ఎక్కువ సీజనల్ వ్యాధల బారిన పడుతున్నారు. ఇక్కడ సాధ్యం కాని డెలివరీ కేసులు, ఇతర శస్త్ర చికిత్సలకు సంబంధించిన కేసులను అగనంపూడి వైద్యవిధాన పరషత్తుకు, కేజీహెచ్‌కు పంపిస్తున్నాం. ఈ కేంద్రానికి అంబులెన్స్ సదుపాయం కూడా ఉన్నది.

-డాక్టర్ పడాల సాయినాథ్

సమన్వయంతో సక్సెస్ చేద్దాం

భాగస్వామ్య సదస్సుపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 14, 15తేదీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సును సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ ఎంస్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. సదస్సు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లో పోలీసు కమిషనర్, జాయింట్ కలెక్టర్, డీసీపీలు, ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఇప్పటివరకు వివిధ శాఖల పరిధిలో పూర్తిచేసిన పనుల వివరాలను తెలుసుకున్నారు. సీఐఐ అధికారులతో కలిసి సమన్వ య లోపం లేకుండా ఏర్పాట్లు పక్కాగా చేయా లని ఆదేశించారు. ఈనెల 9వ తేదీలోగా పోర్టల్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, స్పాట్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేదన్నారు. అందుకు తగ్గట్టుగా సీఐఐ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సదస్సుకు, ముఖ్యమంత్రి తోపాటు గవర్నర్, ఉపరాష్ట్రపతి పాల్గొనే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించా రు సదస్సులో వివిధ సంస్కృతులు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.

భద్రతకు సహకరించాలి: సీపీ

భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి అనేక మంది ప్రముఖులు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం, సీఐఐ సహకరించాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కోరారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద సీఐఐ ప్రతినిధులు ఉండాలని, ప్రతి ఒక్కరు ఫొటోతో కూడిన ఐడీ కార్డును ధరించాలని సూచించారు. రియల్ టైమ్ మానిటరింగ్‌కు అనుగుణంగా డ్యాష్ బోర్డుతో కూడిన వసతిని ఏర్పాటు చేయాలన్నారు. సదస్సులో పాల్గొనే ప్రతినిధులు, ఇతర అధికారుల వివరాలను ఈనెల పదో తేదీలోగా తమ శాఖకు అందజేయాలన్నారు.

ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు అవకాశం

- ములగాడ తహశీల్దార్ రమేశ్‌నాయుడు



ములగాడ తహశీల్దార్ రమేశ్‌నాయుడు

మల్కాపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో 2019 కంటే ముందు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని జీవిస్తున్న వారు తమ స్థలాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ములగాడ తహసీల్దార్ రమేష్‌నాయుడు తెలిపారు. జీవోఎంఎస్ నంబరు 30 ప్రకారం పారిశ్రామిక ప్రాంత వాసుల్లో ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారు క్రమబద్ధీకరణకు డిసెంబరు 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 150గజాలకంటే ఎక్కువ భూమి ఆక్రమించుకుంటే మార్కెట్ రేటు చెల్లించాలన్నారు. అంతకంటే తక్కువ స్థలానికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. ఆక్రమిత స్థలంలో నివాసం ఉండడంతో పాటు ఆ ఇంటికి సంబంధించి విద్యుత్ బిల్లు, ఇంటిపన్ను రశీదు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జతచేయాలన్నారు.

'సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దు'



తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న నాయకులు

పెదగంట్యాడ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ సమీపంలో అదానీ అంబుజా సిమెంటు గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటును నిరసిస్తూ గాజువాక పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'గోబ్యాక్ అదానీ అంబుజా సిమెంట్ యూనిట్' అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెదగంట్యాడ సమీపంలో అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణా ఇంటక్ ఉపాధ్యక్షుడు జె.ముత్యాలు పలువురు కాంగ్రెస్ ఇంటక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా ఎంఈఎస్ పంపుహౌస్ వంతెన

- విద్యుత్ దీపాలు, రెయిలింగ్ లేక వాహన చోదకులకు ఇక్కట్లు



విద్యుత్ దీపాలు లేని పంపుహౌస్ వంతెన

గోపాలపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే నరవ-కొత్తపాలెం రహదారిలోని ఎంఈఎస్ పంప్‌హౌస్ వద్ద మేహాద్రిగెడ్డ కాలువపై నిర్మించిన వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. గోపాలపట్నం నుంచి సబ్బవరం, దువ్వాడకు నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. నరవ నుంచి గోపాలపట్నం వచ్చే సమయంలో వంతెనపైకి వెళ్లాలంటే సుమారు 40 అడుగుల ఎత్తు ఉంటుంది. ఈ మార్గంలో రెండువైపులా రెయిలింగ్ లేకపోవడం, చీకటి పడితే విద్యుత్ దీపాలు కూడా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహన చోదకులు అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు పోకతప్పదు. గతంలో ఇద్దరు విద్యార్థులు వంతెనపై నుంచి ద్విచక్రవాహనంతో సహా కింద పడి ప్రాణాలు పోగొట్టుకున్నారు. అయినప్పటికీ ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై వాహన చోదకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెయిలింగ్‌తో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో కంపించిన భూమి

మల్కాపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం వేకువజామున 4:15 నుంచి 4:17 గంటల మధ్య పలుచోట్ల భూమి కంపించింది. కొంతమంది నిద్రలేచి వాకింగ్‌కు బయలుదేరుతుండగా, రెండుమూడు క్షణాలు భూమి కంపించడాన్ని గుర్తించారు. కుర్చీలో కూర్చుని ఉండగా ఒక్కసారి ఊగానని, బీపీ వచ్చిందనుకున్నానని, భూకంపంగా భావించలేదని ఒకరు తెలిపారు. కాగా తెల్లవారేసరికి ఈ వార్త దావనంలా వ్యాపించడంతో జనం ఆందోళన చెందారు.

పెందుర్తిలో..

పెందుర్తి: మంగళవారం వేకువజామున నగర శివారు పెందుర్తి పరిసర ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపించిందని స్థానికులు పేర్కొన్నారు. పలువురు మాట్లాడు తూ సుజాతనగర్, పెందుర్తి దొగ్గవానిపాలెం, చినముషిడివాడలో 4:15 నిమిషాలకు రెండు సెకన్లపాటు భూమి కంపించిదని తెలిపారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: మంగళవారం వేకువజామున 4:15 గంటల సమయం లో వచ్చిన స్వల్ప భూ ప్రకంపనలు 68, 69 వార్డు ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ఈ భూకంపం గురించి షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో పాటు, విశా ఖ డెయిరీ సిబ్బంది పలువురుకి చెప్పారు. ఉదయం సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పలువురు ఆందోళన చెందారు.

సింధియా పరిసర ప్రాంతాలలో

సింధియా: సింధియా పరిసర ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున సుమారు4:15 సమయంలో భూ ప్రకంపనలు వచ్చాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురైయారు. కకరలోవ, జైంద్రకాలనీ, క్రాంతీనగర్, సింధియా న్యూకాలనీ, ఏకేసీ కాలనీ, రాజీవ్ కాలనీ, త్రినాథపురం, టీడీపీ కాలనీ, తదితర ప్రాంతాల ప్రజలు భయపడ్డారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు పోలీసుల అవగాహన

మల్కాపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు మల్కాపురం పోలీసులు మంగళవారం రాత్రి శ్రీహరిపురం మెయిన్‌రోడ్డులో మొబై ల్ వెహికల్‌పై బుల్లితెర ఏర్పాటు చేసి నగరంలో పలు చోట్ల జరిగిన ప్రమాదాల వీడియోలను చూపించి అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈ దృశ్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తే ప్రమాదాలు జరగవని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై నగరంలో అన్ని సెంటరల్లలో మొబైల్ వెహికల్ పెట్టి అవగాహన కల్పిస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఘనంగా అష్టపహార్ పూజలు



ప్రత్యేక అలంకరణలో పూరీ జగన్నాథుడు

సింధియా, 04 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 63వ వార్డు హిందుస్థాన్ షిప్‌యార్డు న్యూకాలనీ తులసి మండపంలో మగళవారం అష్టపహార్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున తులసీ మొక్కను కాలనీలో ఊరేగించి అనంతరం మండపంలో ఉంచి పూరీజగన్నాథ్ విగ్రహాల వద్ద 24 గంటల పాటు కృష్ణ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఉత్కల్ సమాజ్ నిర్వహకులు తెలిపారు. బుధవారం ఈ పూజలు ముగుస్తాయని వివరించారు. ఈ పూజలో ఒరియా సంఘం పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

పెదగంట్యాడ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ నాయకులు మంగళవారం పెదగంట్యాడలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్, నడుపూరు, సిద్ధేశ్వరం ప్రాంతాల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ, వైఎస్ఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో పాటు ఆస్పత్రులను ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రయత్నాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని వైసీపీ గాజువాక నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ అన్నారు. కార్పొరేటర్ గుడివాడ అనూష, వైసీపీ జిల్లా కార్యదర్శి గుడివాడ లతీశ్ ఆధ్వర్యంలో మంగళవారం మిందిలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అనూష మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ రాజకీయ అంశం కాదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొవాలని కోరారు.

విద్యార్థులకు సంపూర్ణ విజ్ఞానం ఉండాలి

- గాజువాక సీఐ పార్థసారథి

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పుల పట్ల అవగాహన కల్పించుకుంటూ పూర్తి పరిజ్ఞానాన్ని సాధించుకోవాలని గాజువాక సీఐ పార్థసారథి అన్నారు. బెల్ హెచ్‌పీవీపీలోని సంసిద్ధి స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన గాజువాక మండల స్థాయి పాఠశాలల జనవిజ్ఞాన వేదిక చెకుముకి పోటీలను క్లస్టర్ మేనేజర్ ఎం సురేశ్ జ్యోతి ప్రజ్వలన చేయగా, ఈ పోటీల పోస్టర్‌ను సీఐ పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎం.సునీత మాట్లాడుతూ మండల స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో 40 పాఠశాలల నుంచి 70 జట్లు పాల్గొంటున్నాయన్నారు.



రోడ్డుపైనే పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

గాజువాక మార్కెట్‌లో ట్రాఫిక్ కష్టాలు

గాజువాక, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గాజువాక మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఇంతక ముందు రోడ్డు ఇరుకు వల్ల ట్రాఫిక్ సమస్య ఉన్నదని అందరూ భావించారు కానీ ఇప్పుడు రోడ్డు విస్తరణ చేసిన తరువాత కూడా అదే పరిస్థితి. రోడ్డుపైనే వ్యాపారాలు చేయడం, ఆయా దుకాణాలకు వచ్చిన కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేయడమే ట్రాఫిక్‌కు ప్రధాన కారణాలు. పోలీసులు హెచ్చరికలు జారీచేసినప్పటికి వాహనదారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించకుండా అధికారులు, పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రాయల చెరువు పరిశీలన



రాయల చెరువును పరిశీలిస్తున్న నల్లూరు సూర్యనారాయణ

కూర్మన్నపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, కూటమి నాయకులు రాయల చెరువును మంగళవారం పరిశీలించారు. అనంతరం వాకర్స్ చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ గతంతో టీడీపీ హయాంలో రూ.4 కోట్లతో రాయల చెరువు అభివృద్ధి పనులు జరిగాయని, మళ్లీ టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వాకర్స్ విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో క్రీడాకారులకు పతకాలు



పతకాలు సాధించిన క్రీడాకారులతో కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అక్టోబరు 26నుంచి 30వరకు అస్సాంలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ఏపీకి చెందిన క్రీడాకారులు పాల్గొని 34 పతకాలు సాధించారని కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన మంగళవారం గాజువాకలో అభినందించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 34పతకాలు సాధించి దేశంలోనే రెండో స్థానం కైవశం చేసుకున్నారని అన్నారు. ఇటువంటి క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంటా నూకరాజు, కోచ్‌లు వెంకట్, సన్నీ, అనంద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పార్కులో శ్రమదానం

మొంథా తుఫాన్‌కు విరిగిపోయిన చెట్ల కొమ్మలు తొలగింపు

కూర్మన్నపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా విరిగిన చెట్ల కొమ్మలను, విద్యుత్ అధికారుల తొలగించిన చెట్లను జీవీఎంసీ, విద్యుత్ సిబ్బంది తొలగిస్తారని ఎదురు చూడకుండా సమాజంతో బాధ్యతగా మెలగాలన్న ఆలోచనలతో తిరుమలనగర్‌లో మంగళవారం కాలనీవాసులు అమరావతి పార్కుతో పాటు పలు కాలనీల రహదారులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తిరుమల నగర్ కాలనీ ప్రతినిథులు జి.విశ్వేశ్వర రావు, ఎం.పరమానందం పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఏకో వైజాగ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలో పార్కుల్లో చెత్త, చెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. రహదారులు శుభ్రం చేసారు. మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఎవరూ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని మహిళలకు అవగాహన కల్పించారు. ఇంటికొక మొక్కను పంపిణీ చేసి, కంపోస్టు ఎరువును కూడా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాల్యం వికసించేలా..!

బాలబడులపై జీవీఎంసీ అధికారుల ఫోకస్

- చిన్నారులకు విద్యాబోధనపై ప్రత్యేక శ్రద్ధ
- పదిహేనేళ్ల తరువాత కేంద్రాలకు కొత్త పుస్తకాలు
- నగరంలోని మురికివాడల్లో 30 ప్రత్యేక కేంద్రాలు



రేసపువానిపాలెం జీవీఎంసీ స్కూల్లో నిర్వహిస్తున్న బాల్యం బడి



చిన్నారులకు బోధన

సిరిపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బాల్యం బడులకు పూర్వవైభవం తీసుకువచ్చేలా జీవీఎంసీ అధికారులు దృష్టిసారించారు. నగరంలోని వెనుకబడిన కాలనీలు, మురికివాడ (స్లమ్ ఏరియా)ల్లో రోజువారీ కూలిపనులు చేసుకునే నిరుపేద కుటుంబాల్లోని మూడు నుంచి ఆరేళ్ల మధ్య వయసు గల చిన్నారులకు ఆటపాటలతో విద్యనందించి, వారిని బడిబాట పట్టించేలా వీటిని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ప్రతి కేంద్రంలో టీచర్, ఆయాను నియమించారు. విజయవాడ, విశాఖ నగరాల్లో మాత్రమే ఈ విద్యా కేంద్రాలను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

వైసీపీ పాలనలో నిస్తేజం

ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన బాల్యం బడుల నిర్వహణను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. జీవీఎంసీ పరిధిలో 67 కేంద్రాలను ఏర్పాటుచేయగా, వీటిలో 30 కేంద్రాలను స్త్రీ శిశు సంక్షేమశాఖకు అప్పగించారు. మిగిలిన 37 కేంద్రాలను జీవీఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం నిర్వహిస్తోంది. కొవిడ్ అనంతరం తెరిచిన ఈ కేంద్రాలపై నాటి వైసీపీ ప్రభుత్వం హయాంలోని పాలకమండలి పట్టించుకోలేదు. బాల్యం బడిలోని పిల్లలకు భోజనం పెట్టడం ఆపేశారు. దీంతో ఇక్కడికి చిన్నారులను పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపలేదు.ఫలితంగా ఏడుకేంద్రాలు మూతపడ్డాయి. ప్రస్తుతం నగరంలో 30 కేంద్రాలు నిర్వహిస్తుండగా, వీటిలో 800 మంది చిన్నారులు చదువుతున్నారు.

పూర్వ వైభవం దిశగా

నిరుపేదలకు అండగా నిలిచేలా కూటమి ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో బాల్యం బడులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది జీతభత్యాల కోసం వార్షిక బడ్జెట్‌లో రూ.1.5 కోట్లు కేటాయిస్తున్నారు. అయితే బడుల నిర్వహణకు నిధులు లేని పరిస్థితి. ఈ విషయాన్ని ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారులు జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ (సీఎస్ఆర్) ఫండ్‌ను కేటాయించేలా ప్రస్తుత జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ చొరవ తీసుకున్నారు. ఇందుకు పాలక మండలి సానుకూలత వ్యక్తం చేయడంతో కేంద్రాలకు మౌలిక సదుపాయాలు సమకూరుతున్నాయి. స్టీల్‌సిటీ సెక్యూరిటీతో పాటు పలు సంస్థలు కేంద్రాల నిర్వహణకు ఇతోధిక సాయమందిస్తున్నాయి. చిన్నారులకు కుర్చీలను సరఫరా చేస్తున్నారు పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా పారిశుధ్య సామగ్రిని అందించారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఇతర అధికారులు (ఫైల్ ఫొటో)

కొత్త పుస్తకాలు

ఇప్పటివరకు పదిహేనేళ్ల క్రితం ముద్రించిన పుస్తకాలతోనే బాల్యం బడిలో చిన్నారులకు చదువు చెబుతున్నారు. పిల్లల ఆసక్తి, వారి ఆలోచనలకు అనుగుణంగా విద్యాబోధన సాగించాలనే ఆలోచనతో పెద్దబాల శిక్ష మాదిరే సరళమైన భాషతో కూడిన సరికొత్త పుస్తకాలను తాజాగా ముద్రించారు. వీటిని ఇటీవల కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించి, అన్ని కేంద్రాలకు సరఫరా చేశారు. బోధనకు అవసరమైన ఇతర సామగ్రి సమకూర్చుతున్నారు. కొత్తగా ముద్రించిన పుస్తకాలను వినియోగించి, చిన్నారులకు ఎలా బోధించాలో టీచర్లకు ఈనెల మొదటి వారంలో శిక్షణ ఇవ్వనున్నారు.

చిన్నారులకు మధ్యాహ్న భోజనం

బాల్యం బడిలో వైసీపీ పాలనలో నిలిపివేసిన మధ్యాహ్న భోజన సౌకర్యం తిరిగి అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం పౌరసరఫరాల శాఖ బియ్యం సరఫరా చేసేలా కమిషనర్ కేతన్‌గార్గ్ చర్యలు తీసుకున్నారు. అక్షయపాత్ర నిర్వాహకుల ద్వారా భోజనం సరఫరా చేస్తారు. పిల్లలకు యూనిఫాం కూడా ఉచితంగా అందిస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దీనిపై చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పుష్పాలంకరణలో రాసపోలమ్మ

భీమునిపట్నం (రూరల్) నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడు గ్రామాల దేవతగా కొలిచే మజ్జివలస రాసపోలమ్మ అమ్మవారి విగ్రహాన్ని మంగళవారం వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అయ్యప్పసేవా సంఘం ఆధ్వ ర్యంలో ముందుగా సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను చేశారు. భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

నేడు సింహాచలంలో జలహారతి

సింహాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక పౌర్ణిమను పురస్కరించుకుని ఈనెల 5న కొండదిగువ వరాహ పుష్కరిణిలో 'జలహారతి' ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు సింహాచల దేవస్థానం ఈవో ఎన్.సుజాత తెలిపారు. స్వామివారి పూదోటలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో సాయంత్రం 4గంటలకు ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి, ప్రత్యేక వేదికపై ఉంచుతారు. పూజల అనంతరం ఏకహారతి, ద్వయహారతి, కుంభ హారతి, సప్తహారతి, నక్షత్ర హారతులను పుష్కరిణిలోని జలానికి ఇస్తారు. అదే సమయంలో పుష్కరిణి ఒడ్డున మహిళలు దీపారాధనలు చేసేందుకు నూనె, ప్రమిదలు, ఒత్తులను దేవస్థానం సమకూరుస్తుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

7న హాకీ శతాబ్ది ఉత్సవాలు

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): హాకీ విశాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న ఏయూ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్‌లో భారత హాకీ వందేళ్ల ఉత్సవాలు నిర్వహించనున్నామని సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎ స్‌కేఈ అప్పారావు, ఆంజనేయరావు తెలిపారు. దేశంలో హాకీ క్రీడ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించనున్నామన్నారు. శాప్), హాకీ ఆంధ్రప్రదేశ్ నేతృత్వంలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులను సత్కరిస్తామన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతూ అందరికీ అందుబాటులోకి వచ్చిందని, సెల్‌ఫోన్‌లతో ఎన్నో నష్టాలున్నాయని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. స్టీల్‌ప్లాంట్ చైతన్య కళాశాలలో కేఎస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మనదేశం-మనరాష్ట్రం - మన ఆవిష్కరణలు అంశంపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో వస్తున్న అసభ్య సన్నివేశాలు, చిత్రాలు, సంభాషణల కారణంగా విద్యార్థుల మనసు చెడుమార్గం వైపు ప్రయాణిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని దేశప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు.

గూగుల్‌తో మేలి మలుపు

రాష్ట్రానికి గుగూల్ డేటా కంపెనీ రావడం గొప్ప విషయమని ఇది విద్యార్థులకు సువర్ణావకాశమన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయాల్లోకి రావాలన్నారు. కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక వర్సిటీలో సీట్లు సాధించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలనిఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ రఘుకుమార్, ఏజీఎం శ్రీనివాసరావు, ప్రొఫెసర్ షణ్ముఖ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్ఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తదితరులు

ఏయూలో విద్యార్థుల ఆందోళన

- ఐఐఎంకు కేటాయించిన భవనాన్ని తిరిగి తీసుకుని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ తరగతులు నిర్వహించాలని డిమాండ్


విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు మంగళవారం వీసీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)కు కేటాయించిన భవనాన్ని తమ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించాలని కోరుతూ ఎంబీఏ, ఎంకాం, ఎంహెచ్ఆర్ఎంకు చెందిన విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. తరగతుల నిర్వహణకు గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అధికారులు వచ్చి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను రెక్టార్ దృష్టికి తీసుకెళ్లగా.. ప్రొఫెసర్ కింగ్ కిందకు వచ్చి విద్యార్థులతో చర్చించారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో వారంతా వెనుదిరిగారు.

అసలు సమస్య ఇదీ...

ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన భవనాన్ని అధికారులు 2014లో ఐఐఎంకు కేటాయించారు. ఐదేళ్లపాటు తాత్కాలిక క్యాంపస్ నిర్వహణకు ఇచ్చారు. అప్పటికే ఆంధ్ర బ్యాంక్ చేయూతతో నిర్మించిన ఈ భవనంలో ఆంధ్ర బ్యాంక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కానీ ప్రభుత్వ ఆదేశాలతో ఐఐఎంకు కేటాయించాల్సి వచ్చింది. ఒప్పందం మేరకు 2020 నాటికి గడువు ముగిసింది. అప్పటి పాలకులు మరో ఐదేళ్లపాటు ఒప్పందం చేసుకున్నారు. గత నెలాఖరుతో ఈ ఒప్పందం కూడా ముగిసింది. ఇప్పటికే ఐఐఎంకు గంభీ రంలో శాశ్వత క్యాంపస్ సిద్ధమైన నేపథ్యంలో ఈ భవనాన్ని ఖాళీ చేయించి కామర్ అండ్ మేనేజ్‌మెంట్ డిపార్ట్ మెంట్‌కు కేటాయించాలని ప్రొఫెసర్లు, అధికారులు కోరుతున్నారు. స్పందనలేకపోవడం, మరికొన్నాళ్లపాటు ఐఐఎం కు కేటాయించినట్టు విద్యార్థులకు తెలిసింది. దీంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడి ఐఐఎం క్యాంపస్‌లో వారంలో రెండు రోజులు మాత్రమే సాయంత్రం తరగతులు నిర్వహిస్తున్నారని, అంత పెద్ద భవనాన్ని ఎలా విడిచిపెడతారని ప్రశ్నిస్తున్నారు. సుమారు వేయి మంది విద్యార్థులకు తొమ్మిది తరగతి గదులు మాత్రమే ఉన్నాయని, ఈ భవనం అందుబాటులోకి తేవాలంటున్నారు.

వేట సాగింది... వల నిండింది!

సాగర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సముద్రంపై చేపలవేటకు వెళ్లిన సాగర్ నగర్ ప్రాంత మత్స్యకారుల పంట పండింది. కదురు రకం చేపలు భారీగా చిక్కడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ చేప ముక్కు పొడవుగా ఉంటుంది. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో తగిన ధర వస్తుందని భావిస్తున్నారు.



వల నిండుగా చిక్కిన కదురు రకం చేపలు

భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

మద్దిలపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న బాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పరిశీలించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించి సూచనలిచ్చారు. మైదానం లెవలింగ్, పిచ్చి మొక్కల క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, వసతి, ప్రవేశ ద్వారాలు, సుందరీకరణ, డ్రెయిన్ల నిర్వహణపై ఆరా తీశారు. అధికారులు సమన్వయం చేసుకుని లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

దంపతుల అనుమానాస్పద మృతి కేసులో వీడిన మిస్టరీ

పోస్టుమార్టం నివేదికలో ముందుగా అనిత మృతిచెందినట్టు నిర్ధారణ



అనిత, వాసుదేవరావు (ఫైల్)

సీతంపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అక్కయ్యపాలెం సంఘం ఆఫీస్ వద్ద ఆదివారం రాత్రి దంపతుల మృతి మిస్టరీ వీడింది. వాసుదేవరావు బెడ్‌రూమ్‌లో ఉరివేసుకోవడం, అతని భార్య అనిత మంచం వద్ద మృతి చెంది ఉండడం అనుమానాలకు దారి తీసింది. అయితే పోస్టుమార్టం రిపోర్టు ప్రాథమిక సమాచారం ప్రకారం అనిత ముందుగా మృతిచెందినట్టు తేలింది. ఆ తర్వాత గంట వ్యవధిలో వాసుదేవరావు మృతి చెందాడని విశ్వసనీయ సమాచారం. అక్కయ్యపాలెం సంఘం ఆఫీస్ వద్ద నివాసం ఉంటున్న సూరిశెట్టి వాసుదేవరావు (34)కి విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన అనితతో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం జరిగింది. సంఘం ఆఫీస్ వద్ద నివాసం ఉంటున్నారు. మృతిచెందే సమయానికి అనిత ఏడు నెలల గర్భవతి. వివాహ సమయంలో అనిత తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, కట్నకానుకలు, భూమి ఇచ్చారు. అయితే అనితపై అనుమానం పెంచుకున్న వాసుదేవరావు కొద్దికాలంగా ఆమెను వేధిస్తూ, గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఆదివారం తన తల్లిని మధురవాడలో శుభ కార్యక్రమానికి పంపాడు. తిరిగి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడి ఉంటాడని, ఈ క్రమంలో ఆమెను కొట్టి, ఊపిరి ఆడకుండా చేయడంతో అనిత మృతి చెందిందని అనుమానిస్తున్నారు. ఆందోళనకు గురైన వాసుదేవరావు బెడ్‌రూమ్‌లో ఫ్యానుకు ఉరివేసుకున్నాడని చెబుతున్నారు. అనిత గుండె భాగంలో రక్తం గూడు కట్టిందని, దీంతో వాసుదేవరావు ఆమెను కొట్టి ఉపిరి ఆడకుండా చేసి చంపేశాడని భావిస్తున్నారు. కొద్దిరోజుల్లో పూర్తి నివేదిక వస్తుందని ఆ తరువాతే మృతికి స్పష్టమైన కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

విద్యా సంస్థల బస్సుల్లో పిల్లల భద్రతకు ప్రాధాన్యం

- డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాస్

విశాఖపట్నం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థలకు చెందిన బస్సుల్లో పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇన్‌ఛార్జి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్‌సీహెచ్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ మనీష్‌కుమార్‌సిన్హా ఆదేశాల మేరకు జిల్లాలోని స్కూలు/కాలేజీ బస్సుల యాజమాన్యాలు, డ్రైవర్లకు రవాణాశాఖ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సుల్లో డ్రైవర్‌కు అత్యవసర ద్వారం, వేగపరిమితి, అగ్నిప్రమాద హెచ్చరిక అలారం వినియోగించడం పై అవగాహన కల్పించారు. 60 సంవత్సరాలు దాటితే డ్రైవర్‌గా నియమించకూడదని స్పష్టంచేశారు. బస్సుల్లో విద్యార్థుల భద్రతకు విఘాతం కలిగేలా సీట్లు మార్చడం, అత్యవసర ద్వారాలను మూసివేసి సీట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ సీఐ దాశరధి మాట్లాడుతూ రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని, లేదంటే మోటారు వాహనచట్టం ప్రకారం చర్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు పునశ్చరణ తరగతులు, విధి నిర్వహణకు సంబంధించిన సూచనలను ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాస్

క్రైం... crime news

యువకుడి ఆత్మహత్య

- సీఏ పరీక్షలు తప్పడంతో మనస్తాపం



వంశీకృష్ణ (ఫైల్)

మహారాణిపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పరీక్ష ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం కొబ్బరితోట ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఆరిలోవ ప్రాంతానికి చెందిన అఖిల్ వెంకట వంశీకృష్ణ (29) చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) చదువుతున్నాడు. ఒంటరిగా ఉండి చదువుకోవాలని ఉందని ఇంట్లో చెప్పి, టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధి కొబ్బరితోట ప్రాంతంలో గది అద్దెకు తీసుకుని వారం రోజులుగా ఇక్క డే ఉంటున్నాడు. కాగా మంగళవారం ఉద యం ఎంతకీ తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు పరిశీలించగా గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశా రు. సీఐ ఎర్రంనాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, మృతుడి తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతదేహం వద్ద సూసైడ్ నోట్ లభించిందని సీఐ తెలిపారు. అందులో తాను నాలుగేళ్లుగా సీఏ చదువుతున్నా, పూర్తి చేయలేకపోయానని, కాని ఇంట్లో పాసైనట్టు చెప్పి తల్లిదండ్రులను మోసం చేశానని రాశాడు. ఈ క్రమంలో ఆత్మహత్య చేసుకుంటున్నానని, తన చావుకు ఎవరూ కారణం కాదని లేఖలో పేర్కొన్నాడన్నారు.

ఏలేరు కాలువలో యువకుడి మృతదేహం

కొత్తూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొప్పాక వద్ద ఏలేరు కాలువలో యువకుడి మృతదేహం లభ్యమైందని రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ తెలిపారు. గాజువాక ప్రాంతంలోని చినగంట్యాడకు చెందిన పల్లి దిలీప్‌కుమార్ (32) ఈ నెల 2వ తేదీ రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో అనకాపల్లి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి బయలుదేరాడు. అదే రోజు రాత్రిగానీ, సోమవారంగానీ ఇంటికి తిరిగి రాలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం కొప్పాక సమీపంలో ఏలేరు కాలువ వద్ద దిలీప్‌కుమార్‌కు చెందిన బైక్ కనిపించడంతో దగ్గర బంధువైన గొన్న శ్రీనివాసరావు, దిలీప్‌కుమార్ తండ్రి పల్లి అప్పలకొండకు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంంబ సభ్యులు ఇక్కడకు వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు 300 మీటర్ల దూరంలో ఏలేరు కాలువలో దిలీప్‌కుమార్ మృతదేహం కనిపించింది. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని బయటకు తీయించారు. ఎన్టీఆర్ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగాల పేరుతో రూ.91 లక్షలకు టోకరా

- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

గాజువాక, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి దంపతుల వద్ద రూ.91 లక్షలు తీసుకొని మోసం చేసిన కేసులో ఐదుగురిని గాజువాక పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ ఎ.పార్థసారధి తెలిపిన వివరాలిలా వున్నాయి. గాజువాక చట్టివానిపాలేనికి చెందిన సింగం అలేఖ్య ఆమె భర్త వినాయకరావు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. వారు బంధువులు మచ్చ సజని, మచ్చ వెంకటనారాయణ దంపతులు స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి అలేఖ్య, వినాయకరావుల నుంచి దపదపాలుగా రూ.91 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగం రాకపోవడంతో నిందితులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలిస్తూ తప్పించుకుని తిరుగుతున్నారు. నిందితులకు శ్రీహరిపురానికి చెందిన సీరాపు షణ్ముఖ ఆదిత్యకుమార్, సీరాపు రాంప్రసాద్, సీరాపు అనిత సహకరించేవారు. నిందితులు శ్రీహరిపురం, పెదగంట్యాడలో రెండు ఇళ్లు, ఐదు లారీలు కొనుగోలు చేసినట్టు పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులున్నారని వారిని త్వరలో అరెస్టు చేసి, ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని సీఐ తెలిపారు.

నకిలీ సిమ్‌లను యాక్టివేట్ చేస్తున్న ఇద్దరి అరెస్టు

ఎండాడ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కస్టమర్ల ఐడీలతో వినియోగదారులకు తెలియకుండా నకిలీ సిమ్ కార్డులను యాక్టివేట్ చేసి, వాటితో జీ-మెయిల్, సోషల్ మీడియా యాప్‌లను వినియోగిస్తూ సైబర్ నేరగాళ్లకి సహకరిస్తున్న వొడా ఫోన్ డిస్ట్రిబ్యూటర్, సహాయకుడిని సైబర్ క్రైం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు మండలానికి చెందిన గంటా రామకృష్ణ నిడదవోలులో వోడాఫోన్ డిస్ట్రిబ్యూషన్ తీసుకుని సిమ్‌లను యాక్టివేట్ చేసే వ్యాపారం చేసేవాడు. అతడికి అదే జిల్లా తాడేపల్లి గూడేనికి చెందిన అడపా కొండబాబు సహాయకుడిగా పనిచేసేవాడు. ఇద్దరూ కలిసి అక్రమ మార్గంలో సంపాదించాలనే ధ్యేయంతో సెల్ పాయింట్‌కి వచ్చే వినియోగదారుల నుంచి ఐరిస్, వేలిముద్రలు తీసుకుంటున్నట్లు నటించి అవి సరిగ్గా పడలేదని, మళ్లీ తీసుకుని వారి పేరుతో మరో సిమ్‌ని యాక్టివేట్ చేస్తుండేవారు. ఇలా 500 నుంచి 600 సిమ్‌లను యాక్టివేట్ చేసి, వాటిని సైబర్ నేరగాళ్లకి అందించారు. వాటితో కొండబాబు, శరత్, వెంకటేష్ సోషల్ మీడియా యాప్‌ల ద్వారా బెట్టింగ్ ప్రొమోషన్స్ చేయడంతో పాటు, థాయ్‌లాండ్, కంబోడియా దేశాల్లో సైబర్ నేరగాళ్లకి అందజేశారు. కొన్ని రోజులు వినియోగించిన తరువాత మరో నెట్‌వర్క్‌కి మార్చేసేవారు. దీనిపై ఫిర్యాదు అందడంతో నిందితులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో నగరంలో మొబైల్‌సిమ్‌ల డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం పేరుతో కస్టమర్ల ఐడీలను వినియోగించి నకిలీ సిమ్ కార్డులను యాక్టివేట్ చేస్తే చర్యలు తీసుకుంటామని సీపీ శంఖబ్రతబాగ్చి హెచ్చరించారు.

రైలులో ప్రసవం

- మగబిడ్డకు జన్మనిచ్చిన జార్ఖండ్ మహిళ



తల్లీబిడ్డను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తున్న ఆర్‌పీఎఫ్ సిబ్బంది

అనకాపల్లి టౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళుతున్న ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో మంగళవారం జార్ఖండ్‌కు చెందిన మహిళ ప్రసవించింది. జార్ఖండ్‌కు చెందిన సునిక చాటర్ నిండు గర్భిణి. భర్త కండే హస్దాతో కలిసి ఆమె అనంతపురం జిల్లా గుత్తి నుంచి భువనేశ్వర్‌కు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. రైలు అనకాపల్లి సమీపంలోకి వచ్చేసరికి ఆమె ప్రయాణిస్తున్న ఎస్-4 బోగీలోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలియగానే ఆర్‌పీఎఫ్ సిబ్బంది 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. రైలు అనకాపల్లి మూడో నంబరు ప్లాట్‌ఫారానికి వచ్చిన వెంటనే స్టేషన్ సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్‌పీఎఫ్ అధికారులు తల్లీబిడ్డను దించి, 108లో స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

తీరంలో ప్రమాదాల నివారణకు చర్యలు: డీఐజీ

సాగర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్తీకపౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోని 21 మెరైన్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని బీచ్‌లలో ప్రమాదాలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు మెరైన్ రేంజ్ డీఐజీ గోపినాథ్‌జెట్టి తెలిపారు. ఇటీవల బీచ్‌లలో యువకులు సముద్రస్నానాలకు దిగి ప్రమాదాలకు గురవుతున్న దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసుల హెచ్చరికలు పెడచెవిన పెట్టి, సముద్ర స్నానాలకు దిగి ప్రాణా ల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా వివిధ బీచ్‌లలో గోతులు ఏర్పడ్డాయని స్నానాలకు దిగితే వాటిలో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్తీకపౌర్ణమి పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో, వారి సూచనల మేరకు ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలన్నారు.